# 18 ఏళ్ల తర్వాత పరిటాల రవి హత్య కేసు నిందితులకు బెయిల్

2004లో జరిగిన పరిటాల రవి హత్య కేసులో నిందితులకు 18 ఏళ్ల తర్వాత బెయిల్ వచ్చింది. ఈ హత్య కేసులో ఐదుగురు నిందితులకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న పండుగ నారాయణరెడ్డి (ఏ 3), రేఖమయ్య (ఏ 4), రంగనాయకులు (ఏ 5), వడ్డే కొండ (ఏ 6), ఓబిరెడ్డి (ఏ 8)లకు హైకోర్టు బెయిల్ ఇచ్చింది.


# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక


# 500 పాయింట్లకు పైగా నష్టపోయిన సెన్సెక్స్

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు నష్టాలను మూటకట్టుకున్నాయి. అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్ల నిర్ణయాలు వెలువడనున్న తరుణంలో సూచీలు ఒత్తిడికి గురయ్యాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 502 పాయింట్ల నష్టంతో 80,182కి పడిపోయింది. నిఫ్టీ 137 పాయింట్లు కోల్పోయి 24,198కి దిగజారింది.


సూర్యాపేట | గురువారం | 19-12-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 311 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## కాంగ్రెస్ పార్టీయే...
# అంబేద్కర్‌కు వ్యతిరేకం

### రాజ్యసభ రికార్డుల్లో నా ప్రసంగం ఉంది : అమిత్ షా

- కలలో కూడా అంబేద్కర్ ఆలోచనలను అవమానించలేని పార్టీ నుంచి వచ్చానన్న అమిత్ షా
- కాంగ్రెస్ దేశంలో అవాస్తవాలను వ్యాపింప చేస్తోంది
- కాంగ్రెస్ రాజ్యాంగ వ్యతిరేక పార్టీ



న్యూఢిల్లీ,డిసెంబర్18,(నిజం చెపుతాం) కలలో కూడా అంబేద్కర్ ఆలోచనలను అవమానించలేని పార్టీ, సిద్ధాంతం నుంచి తాను వచ్చానని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. రాజ్యసభలో తాను చేసిన పూర్తి ప్రసంగాన్ని మీడియా కూడా ప్రజలకు చూపించాలన్నారు.నిన్న రాజ్యసభలో ఆయన చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ప్రతిపక్షాలు పదేపదే అంబేద్కర్... అంబేద్కర్... అంబేద్కర్ అంటున్నాయంటూ కాంగ్రెస్ సహా విపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో అమిత్ షా.. అంబేద్కర్‌ను అవమానించారంటూ ఇండియా కూటమి నేతలు ఆరోపించారు. ఈ అంశంపై ఆయన ఈరోజు స్పందించారు.కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌కు వ్యతిరేకమన్నారు. రాజ్యసభలో తాను నిన్న చేసిన వ్యాఖ్యలను వక్రీకరించిందన్నారు. కాంగ్రెస్ దేశంలో అవాస్తవాలను వ్యాపింప చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో తాను చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరించిందని, దీనిని తాను ఖండిస్తున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీయే అంబేద్కర్ వ్యతిరేకి.. రిజర్వేషన్ వ్యతిరేకి... రాజ్యాంగ వ్యతిరేక పార్టీ అని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ఎప్పుడూ అంబేద్కర్ స్మారకాన్ని నిర్మించలేదన్నారు. కానీ బీజేపీ మాత్రం ఆయనకు ఎప్పుడూ గౌరవాన్ని ఇచ్చిందని వ్యాఖ్యానించారు. తన ప్రసంగం రాజ్యసభ రికార్డుల్లో చాలా స్పష్టంగా ఉందని వెల్లడించారు. తాను రాజీనామా చేయాలని ఖర్గే డిమాండ్ చేస్తున్నారని, అలా చేయడానికి తాను సిద్ధమే అన్నారు. కానీ మరో పదిహేనేళ్లు వారు ప్రతిపక్షంలోనే ఉండాలని, తన రాజీనామా వల్ల వారికి వచ్చేదేమీ లేదన్నారు.






## మోదీ, అదానీ కలిసి
# దేశ పరువు తీశారు..

- అదానీపై వచ్చిన ఆరోపణలు, మణిపూర్ అల్లర్ల అంశంపై కేంద్ర ప్రభుత్వ వైఖరి
- భారత వ్యాపార సంస్థలు అవినీతిలో కూరుకుపోయాయని విమర్శ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### అదానీ అవినీతిపై మోదీ ఎందుకు మాట్లాడటం లేదు

### అదానీపై విచారణ జరిపించాలి

హైదరాబాద్,డిసెంబర్18,(నిజం చెపుతాం) ప్రధాని మోదీ, బీజేపీపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు.75 ఏళ్లుగా దేశ ప్రతిష్ఠను కాంగ్రెస్ పార్టీ పెంపొందించిందని...

మోదీ, అదానీ కలిసి దేశ పరువు తీసేశారని విమర్శించారు. అదానీ అవినీతిని మోదీ ఎందుకు ప్రశ్నించడం లేదని అసహనం వ్యక్తం చేశారు.అదానీపై వచ్చిన ఆరోపణలు, మణిపూర్ అల్లర్ల అంశంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు ఛలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా రాజ్ భవన్ సమీపంలో సీఎం ధైతాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ పరువు మంటకలిపిన అదానీపై విచారణ జరపాలని రేవంత్ డిమాండ్ చేశారు. భారత వ్యాపార సంస్థలు అవినీతిలో కూరుకుపోయాయని ఆరోపించారు. అదానీ సంస్థలు అమెరికాలో లంచాలు ఇవ్వజూపాయని... చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎఫ్బీఐ నివేదించడంతో అమెరికా ప్రభుత్వం చర్యలకు పూనుకుందని చెప్పారు. అదానీ అవినీతిపై చర్చించేందుకు, జేపీసీ వేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని... అలా చేస్తే అదానీ జైలుకు వెళ్లడం ఖాయమని రేవంత్ అన్నారు. అరెస్టుల నుంచి తప్పించుకోవడానికి బీజేపీకి బీఆర్ఎస్ నేతలు లొంగిపోయారని... అందుకే అదానీకి వ్యతిరేకంగా మాట్లాడటం లేదని విమర్శించారు. అదానీ అవినీతిపై జేపీసీ కోసం సభలో ఏకగ్రీవ తీర్మానం చేద్దామని అన్నారు.

## జమిలి ఎన్నికలపై జేపీసీ.. కమిటీలో ప్రియాంకగాంధీకి చోటు

- 31 మంది సభ్యులతో జేపీసీ వేసిన కేంద్రం



న్యూఢిల్లీ,డిసెంబర్18,(నిజం చెపుతాం) జమిలి ఎన్నికలపై కేంద్ర ప్రభుత్వం సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)ని ఏర్పాటు చేసింది. వివిధ పార్టీలకు చెందిన 31 మందితో జేపీసీని ఏర్పాటు చేసింది. ఇందులో 21 మంది లోక్ సభ సభ్యులు, 10 మంది రాజ్యసభ సభ్యులు ఉన్నారు. జేపీసీలో తెలుగు రాష్ట్రాల నుంచి సీఎం రమేశ్, వల్లభనేని బాలశౌరి ఉన్నారు. ఇటీవలే వయనాడ్ లోక్ సభ నుంచి గెలిచిన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కూడా ఉన్నారు.

## ముంబై తీరంలో ఘోర పడవ ప్రమాదం..

### 66 మందిని రక్షించిన రెస్క్యూ టీం

ఒకరి మృతి, గల్లంతైన వారి కోసం గాలిస్తున్న సిబ్బంది



ముంబై,డిసెంబర్18,(నిజం చెపుతాం) ముంబై తీరంలో ఘోర పడవ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, పడవలోని మరో 66 మందిని రక్షించినట్లు పోలీసులు తెలిపారు. మరికొందరి ఆచూకీ లభ్యం కాలేదని, వారి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. సమాచారం రాగానే ఇండియన్ కోస్ట్ గార్డ్స్ రంగంలోకి దిగి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టింది.

## లగచర్ల కేసులో పట్నం నరేందర్ రెడ్డికి బెయిల్

- మరో 24 మంది నిందితులకు కూడా బెయిల్



హైదరాబాద్,డిసెంబర్18,(నిజం చెపుతాం) వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనలో అరెస్టైన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డికి బెయిల్ మంజూరైంది. లగచర్ల కేసులో నరేందర్ రెడ్డి ఏ1 నిందితుడిగా ఉన్నారు. పట్నం నరేందర్ రెడ్డికి నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అతనితో పాటు ఇదే కేసులో నిందితులుగా ఉన్న 24 మందికి కూడా కోర్టు బెయిల్ ఇచ్చింది. పట్నం నరేందర్ రెడ్డి రూ.50 వేల పూచీకత్తును సమర్పించాలని కోర్టు ఆదేశించింది




## అక్రమ నిర్మాణాల కూల్చివేతపై
# హైడ్రా కమిషనర్ కీలక ప్రకటన

- హైడ్రా రాకముందు అనుమతులిచ్చిన కట్టడాలను కూల్చబోమన్న రంగనాథ్
- ఎఫ్‌టీఎల్‌లో అనుమతులు లేకుండా కట్టిన వ్యాపార కట్టడాలను కూల్చక తప్పదని స్పష్టీకరణ

హైదరాబాద్,డిసెంబర్18,(నిజం చెపుతాం) అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. గతంలో అనుమతులిచ్చి తర్వాత రద్దు చేస్తే ఆ కట్టడాలు అక్రమమే అవుతాయని, కాబట్టి అనుమతులు రద్దైన నిర్మాణాలు ఉంటే వాటిని అక్రమ కట్టడాలుగా పరిగణించి కూల్చివేస్తామని స్పష్టం చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... హైడ్రా రాకముందు అనుమతిచ్చిన ఏ కట్టడాలనూ కూల్చబోమన్నారు.అనుమతి లేకుండా కట్టిన నివాస గృహాలు జులై 2024కు సిద్ధమై, వాటిలో నివాసముంటే హైడ్రా కూల్చివేయబోదన్నారు. ఎఫ్‌టీఎల్‌లో అనుమతులు లేకుండా కట్టిన వాణిజ్య, వ్యాపార కట్టడాలను మాత్రం కూల్చక తప్పదన్నారు. కొంతమంది పేదలను ముందు పెట్టి వెనుక నుంచి చక్రం తిప్పుతున్నారని వ్యాఖ్యానించారు. అలాంటి ల్యాండ్ గ్రాబర్స్ చర్యలను హైడ్రా తీవ్రంగా పరిగణిస్తుందని హెచ్చరించారు.మల్లంపేట కొత్వాల్ చెరువు, అమీన్‌పూర్‌లో కూల్చివేసినవి అక్రమ కట్టడాలేనని వివరించారు. ఎఫ్‌టీఎల్ మార్కింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కాలనీ సంక్షేమ సంఘాలు, ప్రజలు ఇచ్చే ఫిర్యాదులకు హైడ్రా ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. 12 చెరువుల్లో కూల్చివేతలు చేపట్టామని, చెరువుల పునరుద్ధరణకు ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు. హైడ్రా అనేక అంశాలపై స్పష్టమైన వైఖరితో ముందుకెళుతోందన్నారు.

## అసెంబ్లీ బయట
# డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు పెట్టాలి..

- అసెంబ్లీలోకి వచ్చే సభ్యులకు డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలి
- మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్,డిసెంబర్18,(నిజం చెపుతాం) గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అసెంబ్లీలోకి వచ్చే సభ్యులకు డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలని హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కొందరు సభ్యులు ఉదయమే డ్రింక్ చేసి సభకు వస్తున్నారని ఆరోపించారు. సభలోకి వచ్చి ఏం మాట్లాడుతున్నారో వారికే తెలియడం లేదన్నారు.



అందుకే అసెంబ్లీ బయట డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు పెట్టాలని సభాపతిని హరీశ్‌రావు కోరారు.

## శ్రీతేజ్‌ను ఆసుపత్రిలో పరామర్శించిన అల్లు అరవింద్



హైదరాబాద్,డిసెంబర్18,(నిజం చెపుతాం) హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ ఘటనలో తీవ్రంగా గాయపడిన శ్రీతేజ్‌ను సినీ నటుడు అల్లు అర్జున్ తండ్రి, నిర్మాత అల్లు అరవింద్ పరామర్శించారు. సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను పరామర్శించి, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో గాయపడిన శ్రీతేజ్ రెండు వారాలుగా కిమ్స్ ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని విషమంగానే ఉందని కిమ్స్ వైద్యులు చైతన్, విష్ణుతేజ్ నిన్న రాత్రి వెల్లడించారు. ఐసీయూలో వెంటిలెటర్‌పై ఉన్నట్లు చెప్పారు. మెదడుకు ఆక్సిజన్ సరిగ్గా అందడం లేదని, బాలుడిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ట్యూబ్ ద్వారా ఆహారం అందిస్తున్నామన్నారు.

## దమ్ముంటే ఫార్ములా ఈ-రేస్‌పై
# సభలో చర్చ పెట్టండి

### సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ లేఖ



- ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంపై అసెంబ్లీలో చర్చ జరపాలన్న సీఎం
- తెలంగాణకు మంచి జరగాలనే ఈ-రేసింగ్ నిర్వహించినట్లు వెల్లడి
- రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం

హైదరాబాద్,డిసెంబర్18,(నిజం చెపుతాం) ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంపై ఈ శాసనసభలోనే చర్చ జరపాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖ రాశారు. దమ్ముంటే చర్చ పెట్టాలని తాను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానన్నారు. ఈ మేరకు ఆయన సీఎంకు రాసిన లేఖను ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని, అసెంబ్లీలో చర్చ జరిగితే నిజానిజాలు వెలుగులోకి వస్తాయన్నారు. ఈ వ్యవహారంలో గత కొన్ని నెలలుగా తనపై, గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం, నేతలు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని వాపోయారు.ఈ-రేస్ వ్యవహారంపై ఇటీవలి కేబినెట్ సమావేశంలోనూ సుదీర్ఘ చర్చ సాగినట్లు మీడియా కథనాలు వచ్చాయని, కేసులు నమోదు చేస్తామని, గవర్నర్ ఆమోదం తెలిపారంటూ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి మీడియాకు లీకులు వచ్చాయని తెలిపారు. ఈ అంశంపై కేబినెట్‌లో చర్చించడం కంటే శాసనసభ వేదికగా నాలుగు కోట్ల మంది ప్రజలకు తెలిసేలా చర్చ జరిగితే బాగుంటుందన్నారు.తెలంగాణకు, హైదరాబాద్‌కు మంచి జరగాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం ఫార్ములా రేస్ నిర్వహించాలని భావించిందని, 2023లో రేస్‌ను విజయవంతంగా నిర్వహించి అందరి మన్ననలు అందుకున్నట్లు తెలిపారు. ఈ రేస్ వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ.700 కోట్ల మేర లబ్ధి చేకూరినట్లు నీల్సన్ సంస్థ నివేదిక కూడా తెలిపిందని ఆ లేఖలో గుర్తు చేశారు. ఈసారి కూడా ఈ రేస్ జరగాల్సి ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్షంగా రద్దు చేసిందన్నారు. పైగా ప్రభుత్వం తమపై దుష్ప్రచారం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సభలో చర్చిస్తే అన్ని విషయాలను వివరంగా చెబుతామన్నారు.

# రెండవ సారి సిపిఎం జిల్లా కమిటీ సభ్యునిగా ఎన్నికైన ఎం ఏ ఇక్బాల్



ఆలేరు డిసెంబర్ 18 (నిజం చెపుతాం) చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో డిసెంబర్ 15వ తేదీన నుండి 17వ తేదీన వరకు జరిగిన యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం 3వ జిల్లా మహాసభలలో సిపిఎం ఆలేరు పట్టణ కార్యదర్శి ఎంఏ.ఇక్బాల్ ను రెండవసారి జిల్లా కమిటీ సభ్యునిగా ఎన్నుకొన్నారు.15 - 17 వరకు జరిగిన మహాసభలలో సిపిఎం పార్టీ రాబోయే మూడు సంవత్సరాల కాలంలో ప్రజా పోరాటాలను మార్గ నిర్దేశం చేసుకోవడంలో ఈ మహాసభలు విజయవంతం అయ్యాయనీ అన్నారు.జిల్లా కమిటీకి ఎన్నికైన సంధర్భంగా ఎంఏ.ఇక్బాల్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఆలేరు ప్రాంతంలో కార్మికులు,కర్షకులు,పేదలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పాలకులకు కనువిప్పు కలిగే విధంగా పోరాటాలు నిర్వహిస్తామని ఈ పోరాటాలకు ప్రజలు ప్రజాతంత్ర వాదులు సిపిఎం పార్టీకి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.పట్టణ నాయకులు మోరిగాడి రమేష్,ఘనగాని మల్లేశం,వడ్డెమాను బాలరాజు,భువనగిరి గణేష్,కాసుల నరేష్,రాజేష్ లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

**- అదనపు కలెక్టర్..**
**- అధికారుల సమయం పాలన తీరుపై ఆగ్రహం**

రాజపేట,డిసెంబర్18(నిజంచెపుతాం)ఇందిరమ్మ ఇళ్ల సర్వే ఎలాంటి తప్పులకు తావు లేకుండా వేగవంతంగా నిర్వహించాలని జిల్లా (రెవెన్యూ) అదనపు కలెక్టర్ వీరారెడ్డి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను బుధవారం రాజపేట మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో దరఖాస్తు ఆధారంగా సర్వే సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వే ను తనిఖీ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ప్రత్యేక మొబైల్ యాప్ లో నమోదుచేస్తున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పక్కాగా లబ్ధిదారుల వివరాలు సేకరిస్తూ ఆన్లైన్లో సజావుగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హతగల నిరుపేద కుటుంబాలకు ఇళ్లను అందజేసే లక్ష్యంతో సర్వే చేయాలని తెలిపారు. ఇక్కడైనా అవకతవకలకు పాల్పడితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ప్రజాపాలన దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఇచ్చిన సమాచారం ప్రకారంఇంటింటి సర్వే



నిర్వహిస్తున్నామన్నారు. అంతకుముందు తాసిల్దార్ ఆఫీస్ తనిఖీ చేయగా సమయానికి తహసిల్దార్ అందుబాటులో లేక పోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకొని హాజరు రిజిస్టర్ ని తనిఖీ చేశారు.రికార్డులను పరిశీలించి భూ



సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట తహసిల్దార్ దామోదర్,నయాబ్ తహసిల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి,ఎంపీడీవో నాగవేణి,ఎంపీఓ ఆవుల కిషన్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఘాట్ పై వ్యాఖ్యలపై టీడీపీ నేతల ఆగ్రహం

మిర్యాలగూడ డిసెంబర్ 18 (నిజం న్యూస్)మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇష్టానుసారంగా ఎన్టీఆర్ ఘాట్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల తెలంగాణ తెలుగుదేశం పార్టీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టీటీడీపీ నాయకుడు పోగుల సైదులు గౌడ్ మాట్లాడుతూ, "తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు జోలికి వస్తే ఊరుకోం. మీ ప్రభుత్వం అధికారంలో ఉంది కదా అని ఎన్టీఆర్ ఘాట్ పై విషం చిమ్మడం తగదు" అని హెచ్చరించారు.పార్లమెంట్ ఎన్నికల స్ఫూర్తి గుర్తుచేసిన సైదులు గౌడ్ 2023 ఎన్నికల సమయంలో తెలుగుదేశం మద్దతు కావాలని రాజగోపాల్ రెడ్డి మా ఆఫీసుకు వచ్చి టీడీపీ కండువా మెడలో వేసుకున్న విషయాన్ని మరచిపోయారా? అని ప్రశ్నించారు. "తెలుగుదేశం పార్టీ ఓట్లతో గెలిచిన విషయం గుర్తుంచుకోండి. నందమూరి తారక రామారావు స్థాపించిన టీడీపీ తెలంగాణలో దూసుకుపోతున్నప్పుడే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు" అని విమర్శించారు.ఎన్టీఆర్ ఘాట్ పై వ్యాఖ్యలు ప్రజా వ్యతిరేకం "ఎన్టీఆర్ ఘాట్ తొలగిస్తారా అని మాట్లాడడం న్యాయం కాదు. ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతారు. మీ పని ప్రజా సంక్షేమం చూడటం, రేషన్ కార్డులు, ఇళ్లు లేని వారికి ఇళ్లు కట్టివ్వడం, రైతు బంధు, పింఛన్లు అందించడం. ఎన్టీఆర్ ఘాట్ ని విమర్శించడానికి ప్రయత్నిస్తే తెలుగుదేశం కార్యకర్తల ఆగ్రహానికి గురవుతారు" అని సైదులు గౌడ్ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకే నష్టం "నీలాంటి నాయకుల వల్లే కాంగ్రెస్ పార్టీ గతంలో అధోగతి పాలైంది. ఇప్పుడు టిడిపి గెలుపును చూసి భయంతో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు" అని ఆయన అన్నారు.




# పూలే దంపతులకు భారత రత్న ప్రకటించాలి



**-జాజుల లింగం గౌడ్**

మిర్యాలగూడ డిసెంబర్ 18 (నిజం న్యూస్)మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి 194వ జయంతి ఉత్సవాలను జనవరి 3న రవీంద్ర భారతిలో నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. జయంతి ఉత్సవాలకు సంభందించిన గోడ పత్రికలను ఓయూ లోని ఆర్ట్స్ కళాశాల వద్ద బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అద్యక్షతన ఆవిష్కరించినట్లు లింగంగౌడ్ తెలిపారు.లింగంగౌడ్ మాట్లాడుతు సావిత్రిబాయి పూలే అనగానే అందరికీ ఆమె జ్యోతిరావు పూలే భార్యగానో, లేదంటే తొలి మహిళా ఉపాధ్యాయురాలుగానో మాత్రమే ఆమెను తెలుసుకుంటున్నారు. భారతీయ సమాజంలో వేల ఏళ్లుగా పాతుకుపోయిన కుల వివక్ష, అంటరానితనం, సతీ సహగమనం, బాల్య వివాహాలు, మూఢ నమ్మకాల వంటి అసమంజస, అమానవీయ పద్ధతులను రూపుమాపి, అందరూ సమానమే, అందరికీ చదువు, సంపద హక్కులు కావాలని, చదువొక్కటే మనిషిని సమాజంలో గౌరవప్రదంగా జీవించేలా చేస్తుందని చాటి చెప్పి, అందుకోసం తన యావజ్జీవితాన్ని ధారపోసిన గొప్ప సంఘసంస్కర్త, త్యాగశీలి అన్నింటికీ మించి సమాజాన్ని అమితంగా ప్రేమించిన సామాజిక ప్రేమ స్వరూపిణిగా ఆమెను మనం గుర్తుంచుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మణి మంజ

# గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలి

**- పారిశుద్ధ్య కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడి కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలి**

మోటకొండూరు: డిసెంబరు 18(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న 60, వేల మంది కార్మికుల అందరికీ పర్మినెంట్ చేయాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్,వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి చాగంటి వెంకటయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ పైల గణపతి రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజు సిఐటియు ఆధ్వర్యంలో మోటకొండూరు మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిన్నటి రోజున జరిగిన ఛలో ఇందిరా పార్క్ కార్యక్రమానికి పోకుండా అడ్డుకున్న పోలీసులు అడ్డుకున్న సందర్భంగా అక్రమ అరెస్టులు నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ..నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అనంతరం సమస్యలను పరిష్కరించాలని మండల పరిషత్ అధికారి ఎంపీడీవోకు వినతి పత్రం సమర్పించి అనంతరం వారు మాట్లాడుతూ... గ్రామాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజల ఆరోగ్యాన్ని గ్రామాలను కాపాడుతున్న పారిశుద్ధ్య కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడి కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని రిటర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్ష రూపాయలు కల్పించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అతి ప్రమాదకరమైన ప్రభుత్వం ప్రవేశపెట్టిన మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని గత ప్రభుత్వం 9,500 రూపాయాలు చేసాయి ఈ ప్రభుత్వం 1 సంవత్సరమైనా గ్రామ పంచాయతీ కార్మికులను పట్టించుకోపోవడం దారుణమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కన్వీనర్ ఫోట్ట యాదమ్మ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరి ఆంజనేయులు, మండల కన్వీనర్ వడ్డెబోయిన మహేందర్, టౌన్ కన్వీనర్ చెరుకు అనిల్,కొల్లూరు సుధాకర్,జిల్లా నాయకులు గోసంగి పరమేష్, ఆడపు ఇస్తారి,వంగపల్లి బాబు, గందవల్ల




నరసింహ,సుదర్శన్, మదర్,మన మైసయ్య, శ్రీధర్,ఎల్లమ్మ,లక్ష్మి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ బాక్సింగ్ సెలక్షన్స్



మిర్యాలగూడ డిసెంబర్ 18 (నిజం న్యూస్) మిర్యాలగూడలోని రాజీవ్ గాంధీ స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్ బాక్సింగ్ సెలక్షన్ టోర్నమెంట్లో నల్గొండ జిల్లా నుంచి రాష్ట్ర స్థాయికి వివిధ విభాగాల్లో పలువురు క్రీడాకారులు ఎంపికయ్యారు. అండర్-14 బాలికల విభాగంలో ఎస్.కే. ఫరియా, అండర్-17 బాలికల విభాగంలో నందిని, నిహారిక, అండర్-14 బాలుర విభాగంలో డి. దేవా, పి. రిషి కపూర్, పి. నవదీప్, అండర్-17 బాలుర విభాగంలో ఈ. గుణాకర్, పి. జశ్వంత్, సీనియర్ విభాగంలో ఎండి. జునేత్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు తెలంగాణ రాష్ట్ర స్థాయి సీఎం కప్ బాక్సింగ్ పోటీలకు వీరు హాజరవుతారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా డిప్యూటీ స్పోర్ట్స్ ఆఫీసర్ నర్సిరెడ్డి గారు వీరందరిని అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో మెడల్స్ సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బాక్సింగ్ శిక్షకులు ఈ. రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మండల పార్టీ ఆధ్వర్యంలో బిజెపి కార్యకర్తల సమావేశం

మునుగోడు నవంబర్ 18 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని సత్య ఫంక్షన్ హాల్ లో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబల జానయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పర్తి గ్రామానికి చెందిన యువ నాయకుడు వ్యాపారవేత్త గోలి లింగస్వామి వారితోపాటు 100 మంది రాష్ట్ర ఉపాధ్యక్షుల గంగిడి మనోహర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు నాగ వర్షిత్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్, జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్, చండూరు మున్సిపల్ అధ్యక్షులు సత్యం, మాజీసర్పంచ్ పగిళ్ల బిక్షం ప్రచార కార్యదర్శి బొబ్బిలి యాదయ్య, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి లింగయ్య, దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మహేశ్వరం గాలయ్య, మండల ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు పందుల యాదయ్య, యువ మోర్చా మండల అధ్యక్షులు కారింగు అనిల్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఖమ్మంపాటి





భూపాల్, ప్రధాన కార్యదర్శి లు కొండ మల్లేష్, ఒడిగ స్వామి, పెరుమళ్ళ రాము, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు...

# మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మునుగోడు నవంబర్ 18 (నిజం న్యూస్): మునుగోడు మండలం చొల్లేడు గ్రామంలోని గొల్ల గూడానికి చెందిన వంగూరి అంజయ్య అకస్మాత్తుగా మృతి చెందారు. వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ వంతుగా 5500 రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు బురిగిపాక రవి, జనగల సైదులు, వనం యాదయ్య, గోదల శంకర్ రెడ్డి, జనుగల ముత్యాలు, వంగూరి అశోక్, కదిరి లింగయ్య, బొడ్డు శంకరయ్య, చిలుముల రుద్రయ్య, వంగూరు రామచంద్రం, మారయ్య, బుడిగపాక కాశయ్య, ముడిగే యాదయ్య, వీర మల్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు...

# ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు మంత్రి పదవి రావాలని మదన దుర్గమ్మకు ప్రత్యేక పూజలు



యాదగిరిగుట్ట,డిసెంబర్18(నిజంచెపుతాం) ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి మంత్రి పదవి రావాలని కోరుతూ.యాదగిరిగుట్ట మండలం సాదువెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బుధవారం సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం మదనదుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐలయ్యకు పదవి రావాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ డొంకెన బాలరాజు గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు గణేష్ గౌడ్,కొంగరి నరహరి, బడే పరుశు రాం,గుడుగుంట్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత క్యాన్సర్ నిర్ధారణ కార్యక్రమం ప్రారంభం

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 18 (నిజం చెపుతాం) జిల్లాలో క్యాన్సర్ అనుమానిత మహిళలకు హైదారాబాద్ లోని ప్రముఖ యం.ఎన్. జె క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి బుధవారం ఉదయం మున్సిపల్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్,మున్సిపల్ చైర్మన్ పి మహేష్,సన చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు సురభి సత్తయ్య, సురభి నర్సమ్మ లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సన చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో యం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ యాజమాన్యం కోట్ల రూపాయల విలువ చేసే మామోగ్రమి యంత్రాలను ఈరోజు జిల్లాకు తీసుకురావడం జరిగిందన్నారు.మున్సిపల్ పారిశుధ్య మహిళా సిబ్బంది, ఇతర గ్రామాల్లోని క్యాన్సర్ అనుమానిత మహిళలను 102 వాహనం ద్వారా ఇక్కడికి తీసుకురావడం జరిగిందని అందరూ క్యాన్సర్ నిర్ధారణ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా బి.పి. షుగర్, టి.బి వంటి పరీక్షలు సైతం ఈరోజు ఇక్కడే ఉచితంగా నిర్వహిస్తారని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పి. మహేష్ వనపర్తి జిల్లాకు ఖరీదైన వైద్య పరికరాలు తెచ్చి ఉచితంగా క్యాన్సర్ వైద్య పరిక్షలు నిర్వహించినందుకు యం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ యాజమాన్యానికి, సన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కృతజ్ఞతలు తెలిపారు.సన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సురభి సత్తయ్య మాట్లాడుతూ సన చారిటబుల్ ట్రస్ట్ అనేది తన నలుగురి కుటుంబ సభ్యుల పేర్లతో సత్తయ్య, ఆదర్శ్, నర్సమ్మ, అభిలాష్ పెట్టడం జరిగిందని తెలియజేశారు.సన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక సభ్యురాలు, ఆదాయపు పన్ను శాఖ ప్రధాన కమిషనర్ సురభి నర్సమ్మ మాట్లాడుతూ మహిళలు కుటుంబం పై పెట్టే దృష్టి తన ఆరోగ్యం పై పెట్టరని అందువల్ల ఆరోగ్యం క్షీణించాక బాధ పడుతుంటారన్నారు.తన తల్లి క్యాన్సర్ వ్యాధితో 1996 లో మరణించిందని, అందుకే మహిళలకు ఆరోగ్య పరంగా సహాయం చేయాలనే ఉద్దేశంతో సన చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీనివాసులు, కలక్టర్ సతీమణి డా. నిపున్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ పి.కృష్ణ,



యం.ఎన్.జే హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.ప్రసాద్, ప్రోగ్రాం ఆఫీసర్ డా.సాయినాథ్ రెడ్డి, డా.రామచంద్ర రావు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# మిడ్జిల్ లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే

డిసెంబర్ 18మిడ్జిల్ మండల్ (నిజం చెపుతాం) మిడ్జిల్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ సాయన్న మాట్లాడుతూ అర్హత పొందిన ప్రతి ఇంటిని పరిశీలించి వాళ్లకు ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని చెప్పినారు ఇట్టి కార్యక్రమంలో పర్వతాలు వెంకటయ్య జహీర్ రహీం పాల్గొన్నారు



# గూడూరు లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ఆశ్రమ హైస్కూల్లో తనిఖీ...

**- జిల్లా కలెక్టర్, అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18,( నిజం న్యూస్),బుధవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, గూడూరు మండలం, బొద్దుగొండ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంసర్వేను,అయోధ్యపురందామరచర్ల ,గూడూరు లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ఆశ్రమ హై స్కూల్, టీటీడబ్ల్యూ ఆర్ఎస్జెసి లలో మధ్యాహ్న భోజనం తనిఖీ, పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం సిబ్బంది సర్వేనిర్వహించాలని, పక్క సమాచారం సేకరించి నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు, జిల్లా వ్యాప్తంగా వేగంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతుందని, అర్హులైన లబ్ధిదారుల వివరాలు సేకరించి ఇందిరమ్మ కమిటీ సభ్యులు భాగస్వాములను చేస్తూ నిబంధనల ప్రకారం ఎలాంటి ఇబ్బందులూ లేకుండాసర్వేచేస్తున్నామన్నారు,మండలంలోని దామరచర్ల లో గిరిజన కార్పొరేషన్, అయోధ్య పురం, ఐకెపి ద్వారా నిర్వహించబడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు,కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాల నిర్వహించాలని అన్నారు ఇప్పటివరకు వచ్చిన ధాన్యం వివరాల రిజిస్టర్ లను తనిఖీ చేశారు,ధాన్యానికి సంబంధించి





వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు త్వరగా పడే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు, ఆశ్రమ హై స్కూల్, టీటీడబ్ల్యూ ఆర్ఎస్జెసి లలో మధ్యాహ్న భోజనం తనిఖీ, పరిసరాలను పరిశీలించారు, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డైట్ మెనూ షెడ్యూల్ మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని, వసతి గృహంలో పరిసరాలను ఎప్పటికప్పుడు సానిటేషన్ చేపించాలని స్టడీ రూమ్, మరుగుదొడ్లు, క్లాస్ రూమ్స్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు,విద్యార్థినీ ,విద్యార్థుల యొక్క మానసిక, విద్య ,వైద్యం స్థితిగతులను గమనిస్తూ ఉండాలని, వంద శాతం ఫలితాలు వచ్చే విధంగా ప్రణాళిక ప్రకారం విద్యా బోధనలు అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆదాని అవినీతి మణిపూర్ శాంతి భద్రతల వ్యవహారంలో దేశానికి చెడ్డ పేరు

**- యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి**
**- క్యామ రాజేష్.**
**- కల్వకుర్తి అసెంబ్లీ ఉపాధ్యక్షులు - షబ్బుద్దిన్.**

కల్వకుర్తి కడ్తాల్ ప్రతినిధి సిద్ధిక్ డిసెంబర్ 18 ( నిజం చెపుతాం ):-టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అమెరికాలో గౌతమ్ ఆధాని పై వచ్చిన ఆర్థిక అవకతవకల పై మణిపూర్ లో వరసగా జరిగిన అల్లర్లు, విధ్వంసాలపై హైదరాబాదులోని నెక్లెస్ రోడ్ ఇందిరాగాంధీ విగ్రహం నుండి రాజ్ భవన్ వరకు జరిగిన చలో రాజ్ భవన్ కార్యక్రమంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, కల్వకుర్తి అసెంబ్లీ ఉపాధ్యక్షుడు శాబ్బుద్దీన్. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క , ఏఐసీసీ ఇంచార్జ్ శ్రీమతి దీపా దాస్ మున్షి , మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్ కల్వకుర్తి అసెంబ్లీ ఉపాధ్యక్షులు షాబుద్దీన్ మాట్లాడుతూ అమెరికాలో గౌతమ్ ఆధాని పై వచ్చిన ఆర్థిక అవకతవకలు దేశ వ్యాపార, ఆర్థిక రంగాలలో పరువును దెబ్బతీస్తున్నాయన్నారు. భారతదేశంలో ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజల సొమ్మును నరేంద్ర మోడీ బినామీ అయిన గౌతం ఆదానికి కట్టబెడుతున్నారని ఆరోపించారు. ఆధాని పై ఆర్థిక అవకతవకలు, నేరారోపణలు, అవినీతి, మోసం, మని లాండరింగ్, మార్కెట్ మ్యానిపులేషన్ లాంటి అంశాలలో ఆయన పై ఆరోపణలు వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. అలాగే మణిపూర్ లో వరసగా జరిగిన అల్లర్లు, విధ్వంసాల పై మోడీ ఇప్పటి వరకు స్పందించకపోవడం పర్యటించకపోవడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దేశంలో జరుగుతున్న అరాచకాలను విధ్వంసకాండను చూసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. అలాగే ఈ య్నెక్క అంశాల పై బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడకపోవడం బిఆర్ఎస్ బిజెపి ఒక చెట్టుకు మొక్కలని అన్నారు. లగచర్ల ఘటన గురించి నాన్నగగ్గోలు పెడుతున్నారని కానీ నేరెళ్ల ఘటన, ఖమ్మం రైతుల ఘటన మల్లన్న సాగర్ బాధిత రైతుల ఘటనలు తెలంగాణలో ఈ యొక్క రైతు మర్చిపోలేదన్నారు. ఇప్పటికైనా బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు నాయకులు బుద్ధి తెచ్చుకోవాలని అన్నారు.

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం

వరంగల్ ప్రతినిధి డిసెంబర్ 18 నిజం చెప్పుతా%శీ% గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17 డివిజన్ పరిధి జాన్ పాక ఆదర్శనగర్ లో ఇంటింటా సర్వేలో వార్డ్ ఆఫీసర్ కృష్ణ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్నిక ముందు ఇచ్చిన వాగ్దానాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలు పథకాలలో భాగంగా ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అనే రీతిలో ముఖ్యమంత్రి నిర్మాల రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే లక్ష్యంగా చేసుకొని పరకాల శాసనసభ్యులు ప్రకాశ్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ సాల్మన్ ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని జాన్ పాక ఆదర్శనగర్ లో ఇంటింటా సర్వేలో పాల్గొని కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ కృష్ణ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎల్లపురం భరత్ పసునూరి శ్రావణ్ కుమార్ పోచన్న శ్రీలత శ్రీనివాస్ ఆకారపు రాము రవీందర్ డివిజన్ సమన్వయ కమిటీ సభ్యులు ఎండి జానీ బర్దే కోటేశ్వర్ తాటికాయ కృష్ణ రాజు గ్రామ పార్టీ అధ్యక్షులు రావుల యాదగిరి ఉపాధ్యక్షులు సలీం షేక్ దస్తగిరి స్తంభంపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు కమలాకర్ వసంతపురం గ్రామపంచాయతీ అధ్యక్షులు గుండె కార్ రవి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి సింగరపు రాజేష్ మునుపటి రవి పెండ్యాల కుమార్ స్వామి బండి సతీష్ తదితరులు పాల్గొన్నారు





# మృతుడి కటుంబానికి ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్ ఆర్థిక సహాయం

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 18 (నిజం చెప్పుతాం)వనపర్తి మండలం,కాశింనగర్ ఎర్రగట్టు తాండకీ చెందిన మూడవత్ రాములు అనగా అనారోగ్యం తో మృతి చెందారు. ఇట్టి విషయాన్నీ గ్రామ యువకులు హనుమంతు నాయక్, నీలేష్ నాయక్,గోపాల్ నాయక్, రాము నాయక్, గోపాల్ నాయక్ మరియు గ్రామస్తులు వనపర్తి జిల్లా యువనాయకుడు ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్ కి తెలియపర్చగా వెంటనే స్పందించిన సాయి యాదవ్ మృతుడి కుటుంబానికి 5,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు..



# ఆరు గ్యారెంటీల హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం...

**- సీపీఎం మండల కార్యదర్శి ఎండీ యాకూబ్.**
**- సమస్యల అధ్యయనంకై గుర్తూరు, జమస్థాన్ పురం గ్రామాలలో ఇంటింటికి సీపీఎం.**

తొర్రూరు డిసెంబర్ 18 (నిజం చెపుతాం)రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని... రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని సీపీఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్ డిమాండ్ చేశారు. బుధవారం తొర్రూరు మండలం గుర్తూరు, జమస్తాన్ పురం గ్రామాలలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సమస్యల అధ్యయనం కోసం ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎక్కువగా చెప్పిన సమస్యలు రుణమాఫీ, గ్యాస్ సబ్సిడీ, రేషన్ కార్డులు, సైడ్ కాలువలు, ఇండ్లు లేవని చెప్పడంతో పాటు అనేక సమస్యలు తెలియజేశారు. ఈ సందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేస్తానని చెప్పి కొందరికి మాత్రమే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి మరికొందరికి రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేస్తుందని విమర్శించారు. అంతేకాకుండా ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని... ప్రజా సమస్యలను గాలికి వదిలేసి గత ప్రభుత్వాన్ని ప్రస్తుత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వాన్ని గత ప్రభుత్వాలు తిట్టుకోవడం తప్ప వీరి వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదని ఎద్దేవా చేశారు. తక్షణమే ఒకరిని ఒకరు విమర్శించుకోవడం పై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యల పరిష్కారంలో చూపించాలని అన్నారు. వంద రోజులలో అన్ని హామీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం గడుస్తున్నా నేటికీ ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయకుండా ఏడాది సంబరాలు జరుపుకోవడం విడ్డూరమని అన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించి హామీలను అమలు చేయకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి తప్పదని




హెచ్చరించారు. ఈ సర్వే కార్యక్రమంలో సిపిఎం నాయకులు గుద్దేటి సాయి మల్లు, ఉమ్మ గాని యాకయ్య, మర్క సుధాకర్, దొమ్మటి సోమయ్య, కొత్త వెంకట్ రెడ్డి, కొండ రాము, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యానికి మిల్లర్లు వెంటనే డబ్బులు చెల్లించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 18 (నిజం చెపుతాం)బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2022-23 రబీ సీజన్ వేలం వేసిన ధాన్యానికి సంబంధించి మిల్లర్లు వెంటనే డబ్బులు చెల్లించాలని ఆదేశించారు. ఈ విషయంలో రైస్ మిల్లర్లు నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ విషయంలో సహకరించిన మిల్లర్లకే రాబోయే రోజుల్లో ధాన్యం ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. సమావేశంలో సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ బూత్ కమిటీల నియామకం...

తొర్రూరు డిసెంబర్ 18 (నిజం చెప్పుతాం) భారతీయ జనతా పార్టీ (బీజేపీ)సంస్థాగత పర్వం లో భాగంగా బూత్ కమిటీ ల నియామకం ప్రక్రియ ప్రారంభం అయింది.ఈరోజు తొర్రూరు పట్టణంలో స్థానిక 261,264 బూత్ కమిటీల సమావేశం శక్తి కేంద్రం ఇంచార్జ్ మంగళపల్లి యాకయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈసమావేశంలో బీజేపీ రిటర్నింగ్ అధికారి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై 261బూత్ కమిటీ అధ్యక్షులు గా బొమ్మరాతి రాజ్ కుమార్,264 నర్కుటి ఛలపతి రాజ్ లను . మరియు వీరితోపాటు మరో 11మందితో కూడిన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రజాస్వామ్య బద్ధంగా, పార్టీ రాజ్యాంగానుసారంగా ప్రతీ మూడేళ్లకోసారి సంస్థాగతంగా ఎన్నికలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది అని తెలిపారు.దేశంలో ప్రజాస్వామ్య బద్ధంగా పార్టీ నిర్మాణం చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని, పార్టీ కోసం అంకిత భావంతో పని చేస్తున్న ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఇస్తూ పార్టీలో సముచిత స్థానం ఇచ్చి గౌరవించే పార్టీ బీజేపీ మాత్రమేనని తెలిపారు.బూత్ కమిటీల నిర్మాణం పకడ్బందీగా పూర్తి చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం కోసం ఉపయోగపడే విధంగా ప్రణాళికలు



సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశం లో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా కార్యదర్శులు మోడపల్లి సోమన్న,రచ్చ కుమార్, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు మరియు వివిధ మోర్చాల బాధ్యులు గట్టు రాంబాబు,పైండ్ల రాజేష్, కాగు నవీన్, రాయపురం రాజకుమార్,నూకల నవీన్, శీలం శ్రీనాథ్,కుమ్మరికుంట్ల శివ, వెంకన్న, సురేష్, సందీప్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఎస్ ఐ నంటు ఫోన్ చేసి డబ్బులు ఫోన్ పే చేయించుకుంటున్న సైబర్ నేరగాళ్లు..

**- మహబూబాబాద్ జిల్లా ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి**
**- ఇటీవల మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట గూడూరు మండల కేంద్రల్లో సైబర్ నేరగాళ్ల ఘరానా మోసాలు బయటపడ్డాయి.**
**- ఏఎస్ఐ నంటూ పోన్ చేసి డబ్బులు పోన్ పే చేయించుకున్న సైబర్ నేరగాళ్లు.**
**- జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18,( నిజం న్యూస్)పోలీస్ స్టేషన్ నుండి ఏఎస్ఐ ని మాట్లాడుతున్నానని మాటలు కలిపి, ఎస్సై కూతురు హాస్పటల్ లో ఉందని, ఆరోగ్యం బాగాలేదని ట్రీట్మెంట్ కు డబ్బులు కావాలని, క్యాష్ ఇస్తానని ఫోన్ పే చేయాలని కోరినసైబర్నేరగాళ్ళు.కొద్ది సేపటి




తరువాత ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ అని రావడంతో తాను మోసపోయానని తెలిసి పోలీసులను ఆశ్రయించారు.కావున ప్రజలు ఎవరు కూడా పోలీసులని ఫోన్ చేసి డబ్బులు పంపమంటే పంపి మోసపోవద్దు వన్ ఎస్పీ తెలిపారు. సైబర్ నేరస్థుల వలలో చిక్కి డబ్బులు పోగొట్టుకోవద్దు. ఎవరైనా ఈ విధంగా ఫోన్ చేసినట్లయితే వెంటనే 1930 ఫోన్ చేసి తెలుపాలని ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్ తెలిపారు.

# డోలక్ మదుకు నేషనల్ కళా రత్న అవార్డు

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 18: బహుజన సాహిత్య అకాడమీ 17వ నేషనల్ కాన్ఫరెన్స్ న్యూ ఢిల్లీలో జరిగినటువంటి నేషనల్ అవార్డుల ప్రదానోత్సవంలో భాగంగా మన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ గ్రామానికి చెందిన చిలుముల మధుబాబుకి వారి ప్రతిభని గుర్తించి కళారంగంలో బెస్ట్ డొలకిస్ట్ నేషనల్ కళారత్న అవార్డు అధ్యక్షులు నల్ల.రాధాకృష్ణ చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది. ఒక మారుమూల నిరుపేద కుటుంబంలో జన్మించిన మధుబాబు కళారంగంలో తనదైన ముద్రను వేసి అంచెలంచెలుగా ఎదుగుతూ అనేక సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. ఈ విషయం తెలిసి జయశంకర్ భూపాలపల్లి జిల్లా వాసులు మధుబాబుని అభినందించారు.



# ముఖ్యమంత్రి క్రీడా కప్ పోటీల ఏర్పాట్ల పరిశీలన...



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18,( నిజం న్యూస్)నేటి నుండి 19 నుండి 21 వరకు మూడు రోజులపాటు పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జరగనున్న జిల్లా స్థాయి ముఖ్యమంత్రి క్రీడా కప్ పోటీల ఏర్పాట్లను అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, సంబధిత అధికారులతో కలిసి స్టేడియంను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఆయన వెంట మహబూబాబాద్ ఆర్డీవో కృష్ణవేణి, జిల్లా క్రీడల అధికారిని జ్యోతి, మున్సిపల్ కమిషనర్ రవీందర్, డి ఇ ఉపేందర్, మహబూబాబాద్ తహసీల్దార్ భగవాన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఇసుక అక్రమ రవాణాకు సహకరిస్తున్నది ఎవరు..

### - తరలింపులో కాంగ్రెస్ నాయకులదే హవా
### - మేం చెప్తే అధికారులు మా మాటే వింటారని తెగేసి చెపుతున్న వైనం

నర్సింహులపేట డిసెంబర్ 18(నిజం చెపుతాం)నర్సింహులపేట మండలంలోని ఆకెరు వాగు పరివాహక ప్రాంతం నుండి నిత్యం వందలాది ట్రాక్టర్లలో ఇసుక అక్రమంగా రాత్రి తరలి వెళ్తున్నా అడ్డుకునే వారు లేరు. దీంతో అక్రమార్కుల వ్యాపారానికి అడ్డు అదుపు లేకుండా పోతుంది. మండలంలోని జయపురం, జయపురం శివారు బక్కతండ, కౌసల్యదేవిపల్లి, రామన్నగూడెం, ఫకీరతండా గ్రామాల ఇసుక ర్యాంపుల నుండి యదేచ్ఛగా రేయింబవళ్లు సంబంధిత అధికారుల కళ్లెదుటే ఇసుక తరలిస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందులో అధికారుల వాటా ఎంత ఉందోనని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే మండలంలోని ఇసుక తరలిస్తుండడంతో ఆయా ప్రాంతాల్లో భూగర్భ జలాలు ఇంకిపోయి పంటలు ఎండిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. పెద్ద మొత్తంలో బాహాటంగా ఇసుక అక్రమంగా తరలించడంలో ట్రాక్టర్ల యజమానులకు సహకరిస్తున్నది ఎవరు..? అని, అధికార కాంగ్రెస్ పార్టీ లీడర్లే ఇసుకను బహిరంగంగా తరలిస్తున్నారని, పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. కొందరు ఇసుక వ్యాపారులు మేం చెప్తే అధికారులు మా మాటే వింటారని ఎవరికి చెప్తారో చెప్పుకోండి అని బహిరంగనే ఆరోపిస్తున్నారు. ఇలా ఇన్ని రోజులు ఇసుక మాఫియా అడ్డుకునే నాధుడే లేడా అని ప్రజలు అర్పిస్తున్నారు సంబంధిత అధికారులకు మామూళ్లు ముట్టజెప్పి ఇసుక తరలింపునకు ఎలాంటి ఆటంకం లేకుండా చూస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అర్ధరాత్రి వేళ్లలో ఇసుక అక్రమ రవాణ జోరుగా సాగుతుందని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

### అధికారపార్టీ కాంగ్రెస్ నేతల అండ..!

గ్రామ స్థాయిలోని కొంతమంది కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా ఇసుక రవాణాలో భాగస్వాములవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలో ఇసుక అక్రమ రవాణాను ప్రశ్నించిన వారిపై అధికార పార్టీ నాయకుల నుంచి బెదిరింపులు వస్తున్నట్లు సమాచారం. పర్మిషన్ లేకున్నా ఇసుకను తరలిస్తున్నారని ప్రశ్నిస్తే, అధికారుల అండదండలు ఉన్నాయని, ఇష్టం ఉన్నచోట చెప్పుకోండి అంటూ ఎదురు దాడికి దిగుతున్న సందర్భాలు ఉన్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా మైనింగ్, రెవెన్యూ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడలేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పట్టపగలు, రాత్రి వేళల్లో అతివేగంతో ట్రాక్టర్లు రోడ్లపై ప్రయాణిస్తుంటే ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇసుక దందాకు అధికారులు సహకరిస్తున్నారని ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. మండలంలోని జయపురం, జయపురం శివారు బక్కతండ, కౌసల్యదేవిపల్లి,



రామన్నగూడెం, ఫకీరతండా గ్రామాల ఇసుక ర్యాంపుల నుండి ఆనుకుని ప్రవహించే వాగు పరీవాహక ప్రాంతాల నుంచి ఇసుకను కొల్లగొడుతున్నారు. ర్యాంపులున్న గ్రామాలలో ఒక్కొక్క ర్యాంప్ నుండి నెలకు లక్షల్లో ముడుపులు మూడుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా అక్రమ రవాణాకు సంబంధిత అధికారులు చూసీచూడన్నట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక రవాణాపై నిఘా పెంచాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

# సైబర్ నేరగాళ్ళు చేసే ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండండి




గూడూరు ప్రతినిధి డిసెంబర్ 18 నిజం చెబుతాం గూడూరు, కొత్తగూడ, గంగారం మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఈ మద్య కాలంలో సైబర్ నేరగాళ్ళు కొత్త తరహా నేరాలకు పాల్పడుతున్నారు. సైబర్ నేరగాళ్ళు మీకు ఫోన్ చేసి మీ పరిధిలో గల పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్/హెడ్ కానిస్టేబుల్/%ూూ×/ూ×% లము అంటూ కాల్ చేసి వారికి అత్యసరముగా డబ్బులు అవసరం అయ్యాయని, వెంటనే వారి నెంబర్ లకి ఫోనేపే/ గూగుల్ పే చేయాలనీ చెప్పి సాయంత్రం వరకు తిరిగి నగదు/లిక్విడ్ డబ్బులు ఇచ్చేస్తామని మాయమాటలు చెప్పి అమాయకపు ప్రజల వద్ద నుండి డబ్బులు కాజేస్తున్నారు. కావున మండల ప్రజలు అందరు ఇలాంటి సైబర్ నేరగాళ్ళు చేసే ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండి మోసపోకుండా జాగ్రత్త పడండి, అలాగే మీ చుట్టూ పక్కల వారికి కూడా అవగాహనా కలిగించగలరు .ఒకవేళ ఈ తరహా ఫోన్ కాల్స్ మీకు వచ్చినట్లయితే వెంటనే ఆ ఫోన్ కట్ చేసి మీ సమీప పోలీస్ స్టేషన్ కు వెళ్ళి అతడి ఫోన్ నెంబర్ వివరాలు తెలియజేయగలరు.కొత్తగూడ పి.యస్:సెల్: 8712656965 గంగారం పి.యస్:సెల్: 8712656967

# హిందూ ముస్లింల ఐక్యతను చాటిన అష్ఫాఖుల్లా ఖాన్,రాంప్రసాద్ బిస్మిల్

### - మహమ్మద్ అలీమ్ కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ మైనార్టీ సెల్ నాయకుడు.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18,( నిజం న్యూస్)స్వాతంత్ర సమరయోధులు అష్ఫాకుల్లాఖాన్ , రాంప్రసాద్ బిస్మిల్ లు దేశం కోసం ప్రాణాలను అర్పించడం, హిందూ ముస్లింలు ఐక్యతకు నిదర్శనం. యుక్త వయసు నుండే స్నేహితులైన బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్ దేశ స్వాతంత్ర్యం కోసం,బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసి, ఒక కుట్రకేసులో జైలు పాలై ,ఒకేరోజు 19డిసెంబర్1927 నాడు ఉరితీయబడ్డారు .యుక్త వయసు నుండి మతాలు వేరైనా,దేశస్వతంత్రం లక్ష్యంగా ఒకే ఆలోచనతో, కలిసి పెరిగిన హిందూ ముస్లిం మిత్రులు."హిందూ ముస్లిం ఐక్యత"కువీరి స్నేహమే నిదర్శనం.మతాల పేరిట, కులాల పేరిట ఒకరికి ఒకరు దూరం అవుతున్న ఈ కాలంలో అలాంటి వారిని స్మరించుకోవడం అత్యవసరం.దేశం కోసం కలిసి పోరాడడమే కాదు ,అదే దేశం కోసం కలిసి"చావడానికి"కూడా సిద్ధమని నిరూపించి ఒకేరోజు దేశం కోసం ప్రాణాలు అర్పించారు.నేటి యువత వీరిని ఆదర్శంగా తీసుకొని హిందూ,ముస్లిం "మతసామరస్యానికి"కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది."దేశం కోసం ఉరి కంబం ఎక్కిన మొట్టమొదటి ముస్లిం భారతీయుడిగా అష్ఫాఖుల్లా ఖాన్ చిరస్మరణీయుడు. ఈ రోజున బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్ లను స్మరించుకోవడం మనందరి బాధ్యత

# డిమాండ్లు నెరవేర్చడమా లేక నేను చావడమా..



### - జిల్లా అధ్యక్షులు కొత్తూరు రవీందర్

జయశంకర్ భూపాలపల్లి భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 18 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలి నందు ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పేద, మధ్య తరగతి వర్గాల ప్రజల కు విద్యా, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు సాధనకై ఆమరణ నిరాహార దీక్షలు తెలంగాణలోని 33 జిల్లాలలో చేపట్టడం జరిగింది.ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు విశారదన్ మహరాజ్ పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు కొత్తూరు రవీందర్ అంబేద్కర్ కూడలి నందు అమరణ నిరాహార దీక్ష కూర్చోవడం జరిగింది. వివరాల్లోకి వెళితే గత నెల 16వ తారీకు నుండి ఇప్పటివరకు అనేక విధాలైన రిలే నిరాహార దీక్షలు కావచ్చు, కలెక్టర్లకు వినతి పత్రాలు రూపాన హక్కుల సాధనకై నిరసనలు తెలపడం జరిగింది. కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎలాంటి స్పందన లేని కారణంగా ఆమరణ దీక్షకు దిగడం జరిగింది. ఈ సందర్భంగా ఈ ఐదు డిమాండ్లు నెరవేర్చే వరకు నేను ఆమరణ దీక్షను కొనసాగిస్తాం అన్నారు. ఆ డిమాండ్లను నేరవేర్చడమా లేక నేను చావడమా.. అని నిక్కచ్చిగా మాట్లాడాడు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తలు, కుల సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

# మెడికల్ కాలేజి ఆఫీస్ సూపరెండేంట్ గా ఎండీ మొయిజ్



నర్సంపేట టౌన్ రిపోర్టర్ డిసెంబర్ 18(నిజం న్యూస్ ) నర్సంపేట: వరంగల్ లోని కాకతీయ మెడికల్ కళాశాలలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ ఎండీ మొయిజ్ పదోన్నతి పొందారు. నర్సంపేట మెడికల్ కాలేజి ఆఫీస్ సుపరిటెండెంట్ గా పోస్టింగ్ పొందారు. ఈ నేపథ్యంలో నర్సంపేట ప్రభుత్వ వైద్యశాల ఆసుపత్రి సుపరిటెండెంట్ డాక్టర్ మోహన్ దాస్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. టిఎన్జీవో హానుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, మొయిజ్ లు మోహన్ దాస్ కి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా గతంలో కాకతీయ మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ గా పని చేసిన డాక్టర్ మోహన్ దాస్ మాట్లాడుతూ మొయిజ్ సేవలు మరువలేనివన్నారు. నిబద్ధతతో పనిచేసిన వ్యక్తిఅని, పదోన్నతి పొందిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ...





### - దాత తోడేటి వెంకన్న సహకారంతో.

మహబూబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18,( నిజం న్యూస్)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ లో దాత తోడేటి వెంకన్న సహకారంతో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ రవీందర్ రెడ్డి చేతుల మీదుగా పదవ తరగతి విద్యార్థులకు దాదాపు 15 వేల రూపాయల విలువగల స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్య క్షేత్రంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అవ్యజ బంధువుగా ఉండాలని, ప్రతి విద్యార్థి లిటిల్ టీచర్ కాన్సెప్ట్ ను పెంపొందించుకోవాలని, 100% ఫలితాలు సాధించేలా కృషి చేస్తూ బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు సంపాదించుకునేలా ప్రతి విద్యార్థి కృషి చేయాలని, విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పినటువంటి పాఠ్యాంశాలను అవగాహన చేసుకుని స్టడీ మెటీరియల్ ను ఉపయోగిస్తూ పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలను సాధించాలని పేర్కొంటూ, ప్రభుత్వ బడులకు దాతల సహకారం ఎంతో అవసరమని, ఈ సందర్భంగా స్టడీ మెటీరియల్ దాత తోడేటి వెంకన్న ని ప్రశంసించడం జరిగింది. అదేవిధంగా మరొక విశిష్ట అతిథిగా విచ్చేసిన మైస శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థులంతా పేద విద్యార్థులని మన అందర్నీ పేదరికం నుంచి గట్టెక్కించడానికి చదువు ఒకటే మార్గమని ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తోడేటి వెంకన్న, జిల్లా సైన్స్ అధికారి బి అప్పారావు, ప్రధానోపాధ్యాయులు బి రాజు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ మెగా హెల్త్ క్యాంపుకు అపూర్వస్పందన




నేరేడుచర్ల18( నిజం చెపుతాం న్యూస్):లవయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ అపోలో హాస్పిటల్స్ సౌజన్యంతో నేరేడుచర్లలో మెగా హెల్త్ క్యాంపు నిర్వాహకులు లయన్ తాటికొండ జానకిరామ్ రెడ్డి ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. గుండె వైద్య నిపుణులు డాక్టర్ రాపోలు కరుణాకర్ , ఆర్థోపెడిక్ డాక్టర్ కిరణ్ వర్మ వృద్ధ రాజు డాక్టర్లతో అపోలో ఆసుపత్రి నుంచి టుడి ఏకో , ఈసీజీ , రక్త పరీక్షలు , బీపీ షుగర్ అలాంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్పర్సన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్ పర్సన్ అలక సరిత ప్రారంభించారు ప్రాథమిక ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ నాగిని,ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి, తహసిల్దార్ సైదులు లు ప్రత్యేకంగా ఆహ్వానితులుగా వచ్చారు. నేరేడుచర్ల లైన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర్ర రామస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్టిక్ చైర్పర్సన్ బట్టు మధు, వై సత్యనారాయణ రెడ్డి, సభ్యులు కంది బండ శ్రీనివాస్, సుంకర క్రాంతి కుమార్, కొనతం సీతారాం రెడ్డి, రాచకొండ అంజయ్య, రామన్న, గుండ సత్యనారాయణ, కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి ఎస్కే యూసుఫ్, కిత కనకయ్య, పూర్ణ చంద్ర రెడ్డి, మూలగుండ్ల వెంకటరెడ్డి, బసవ కోటేశ్వరరావు, విశ్వనాథం చిత్రం, మాజీ జెడ్పిటిసి రాపోలు నరసయ్య, డాక్టర్ బెనర్జీ, డాక్టర్ నాగిని, సుధాకర్, సైదా ఆదిరెడ్డి, లక్ష్మారెడ్డి,యారవ సురేష్, వల్లంచెట్ల రమేష్ బాబు, ఆకారం వెంకటేశ్వర్లు, కర్రీ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చౌరస్తాలో.. వెహికల్ చెకింగ్





రామగుండం డిసెంబర్ 18. (నిజం చెపుతాం)గోదావరిఖనిబీసిపి ఆదేశాల మేరకు, మున్సిపల్ చౌరస్తాలో స్పెషల్ వెహికల్ చెకింగ్ ఏం చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా.. వాహనదారులకు సంబంధించి,వారి డ్రైవింగ్ లైసెన్స్, వెహికల్ యొక్క రిజిస్ట్రేషన్ పేపర్లు, ఇన్సూరెన్స్ పేపర్లు, ఫిట్నెస్ సర్టిఫికెట్లు,చెక్ చేయడం జరిగినది.అదేవిధంగా... డ్రంక్ అండ్ చెక్ చేయడం అయినది.వాహనదారులు వాహనాన్ని నడుపుతున్నప్పుడు, కచ్చితంగా వాహనానికి సంబంధించిన అన్ని రకములైన డాక్యుమెంట్స్ కలిగి ఉండాలనీ,ఎలాంటి మత్తు పానీయాలు సేవించి, వాహనాలు నడపరాదని, ప్రమాదాలకు గురి కాకుండా..సురక్షితంగా మీ గమ్యస్థానాలను చేరుకోవాలని,హెల్మెట్లు కచ్చితంగా వాడాలని పోలీసులు వాహన దారులకు విజ్ఞప్తి చేశారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల స్కానింగ్ సెంటర్ల తనిఖీ

### - జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి, మురళీధర్.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్18, (నిజం న్యూస్)జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళీధర్ ఆదేశానుసారం, బుధవారం మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం నేతృత్వంలో మహబూబాబాద్ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులైన ధరణి, మేడ్ విజన్, నిక్మా హెల్త్ కేర్ సెంటర్, తేజస్వి నర్సింగ్ హోమ్, మైత్రి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులలో స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ ఆఫీసర్ మాట్లాడుతూ, మేనేజ్మెంట్ వారు అంధించే సేవలకు తీసుకునే రుసుములకు సంబంధించిన ధరల పట్టికను అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని, ఆసుపత్రు లో సిబ్బంది యొక్క వివరాలను మరియు వారి యొక్క అర్హత సర్టిఫికెట్స్ ను అందుబాటులో వుంచాలని, ఒకవేళ సిబ్బంధిని గాని డాక్టర్ లను కానీ మార్చినట్లైతే, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖకార్యాలయమునకు అట్టి వివరములు ముందు గానే తెలియ పరచాలని, గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్ష నేరమని, శిక్షార్హులవుతారని పేర్కొంటూ, ప్రతి నెల ఐదవ తేదీ లోపు పిసిపిఎన్డిటి ఎఫ్ దరఖాస్తులు జిల్లా కార్యాలయానికి పంపించాలని అన్నారు.ఈ తనికీలలో హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి.రాజు, ఎల్ డి కంప్యూటర్ అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# రావులపల్లిలో రైతులు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యయత్నం?

**- 70 సంవత్సరాల క్రితం రైతుల బాట, కాలువలను తొలగించిన వైనం**

**-తుంగతుర్తి పోలీసులు ఎదుటనే పెట్రోల్ పోసుకున్న రైతులు**

**- జిల్లా కలెక్టర్ విచారణ జరిపి మాకు న్యాయం చేయాలని బాధిత రైతుల ఆవేదన.**

తుంగతుర్తి ప్రతినిధి డిసెంబర్ 18 నిజం చెపుతాంసూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం రావులపల్లి గ్రామంలో 70 సంవత్సరాల క్రితం రైతులు వెళుతున్న బాట, కాలువలను గ్రామానికి చెందిన స్వార్ధపరులు బాటను తొలగించడంతో బాధిత రైతులు ఆవేదనకు గురై తుంగతుర్తి పోలీసుల ఎదుట ఏకంగా పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యానికి పాల్పడిన సంఘటన బుధవారం ఆలస్యంగా వెలుగు చూసింది.రావులపల్లి గ్రామానికి చెందిన బాధిత రైతులు తెలిపిన విశ్వసనీయ సమాచార మేరకు.... గడచిన సుమారు 70 సంవత్సరాల నుండి కొంతమంది రైతులు ఒక ప్రక్క బాటను, మరొక ప్రక్క కాలువతో వ్యవసాయం చేసుకుంటున్నారు. ఈ మధ్యకాలంలో బాటా కాల్వ పై పెద్దమనుషులు కన్నెర్ర చేసి ఏకంగా ప్రజావాణికి వెళ్లి బాట లేనట్లు అధికారులతో సృష్టించారు గతంలో ఇక్కడ బాట ఉన్నట్టు అధికారులే పేర్కొన్నారు. జరిగిన సంఘటనపై జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధిత రైతుల కుటుంబాలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు

# బూరుగడ్డ దేవాలయంలో గోదా అమ్మ వారికి అభిషేక కార్యక్రమం



హుజూర్ నగర్ డిసెంబర్ 18 నిజం చెపుతాం న్యూస్ధనుర్మాసం సందర్భంగా ముడవ సుప్రభాత సేవ, ఆరాధన, గోదా అమ్మవారికి అభిషేకం, మరియు అష్టోత్తర శతనామావళి, గోత్రనామార్చన, సేవా కాలము, ఆరగింపు, స్వామివారికి, అమ్మవారికి, ఆల్వార్లకు, మంగళాశాసనము, లిముడవ పాశుర తాత్పర్యం (బావం) దేవాలయం ప్రాంగణంలో పల్లకి సేవ, తదనంతరం తీర్థ ప్రసాద వినియోగం జరిగినది, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు:- గంధం అంజయ్య, టిపిరిశెట్టి హరీష్ కుమార్, మెరిగా కవిత, వేముల నరసింహారావు, కోలా కృష్ణ ప్రసాద్, పెనుబెల్లి హనుమంతరావు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి లక్ష్మణరావు, అర్చకులు, ముడుంబై హరీష్ కుమారా చార్యులు, మరియు యరగాని పూర్ణ, రాగం లింగయ్య, మాడుగుల లింగయ్య, యరగాని గురవయ్య, అనసూర్యమ్మ, పుష్ప, పద్మ, లక్ష్మీ, అరుణమ్మ, సక్కుబాయమ్మ, నాగమణి, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు భక్తురాండ్లు, పాల్గొన్నారు,

# కబడ్డీ అసోసియేషనీ ఏకగ్రీవంగా ఎన్నుక




హుజూర్ నగర్ డిసెంబర్ 18 నిజం చెపుతాం న్యూస్రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ పిలుపుమేరకు హుజూర్నగర్ నియోజకవర్గం లో కబడ్డీ మండలాల వారిగా కమిటీలనూ ఎంపిక చేయడంలో భాగంగా హుజూర్ నగర్ మండల అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికను రాష్ట్ర అడహక్ కమిటీ సభ్యులు భూలోకరావు కర్తయ్య మహబూబ్ జానీ మధు ల ఆధ్వర్యంలో హుజూర్నగర్ కబడ్డీ అసోసియేషన్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. హుజూర్నగర్ మండల అధ్యక్షులుగా అల్లం ప్రభాకర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడలలో కబడ్డీ క్రీడ అగ్రస్థానం ఉంటుందని, రాబోయే రోజుల్లో గ్రామాల నుండి ఉన్నత స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిని మండలాల వారీగా ఎంపిక చేసి జిల్లా కబడ్డీ, రాష్ట్ర కబడ్డీ పోటీలలో పాల్గొనేలా క్రీడాకారులను తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో త్వరలో హుజూర్ నగర్ టౌన్ లో మినీ స్టేడియం శంకుస్థాపన పనులు నిర్వహించనున్నామని, తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు ప్రముఖ ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలియజేశారు. హుజూర్నగర్ మండల కమిటీ ఎంపికైన వారిలో సెక్రటరీ గా రమేష్ బాబు, జాయింట్ సెక్రటరీలుగా పి, క్రాంతి కుమార్ ఎంఏ గఫర్, కోశాధికారి గా గువ్వల వీరయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా వినోద్ .నాగరాజు సిహెచ్ మహేష్ ,అవుల నాగరాజు లు ఎంపిక కావడం జరిగింది.

# రామకృష్ణకు ఘన నివాళి



నెరేడుచర్ల్ డిసెంబర్ 18 నిజం చెపుతాం న్యూస్: లైన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో బుధవారం అనారోగ్యంతో మరణించిన లయన్ సభ్యుడు లింగబోయిన రామకృష్ణకు ఘన నివాళులు అర్పించారు. అప్పన్నపేట గ్రామ సర్పంచ్ గా, లైన్స్ క్లబ్ కోశాధికారిగా గతంలో సేవలు అందించిన రామకృష్ణ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జోన్ చైర్పర్సన్ చెల్లా ప్రభాకర్ రెడ్డి, నేరేడుచర్ల అధ్యక్షులు జీలకర్ర రామస్వామి, పూర్వాధ్యక్షులు కొనతం సీతారాం రెడ్డి ,సుంకర క్రాంతి కుమార్ , ఎడపల్లి సత్యనారాయణరెడ్డి, కందిబండ శ్రీనివాస్, పూర్ణచంద్రారెడ్డి, కనకయ్య, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి..

హుజూర్ నగర్ డిసెంబర్ 18 నిజం చెపుతాం న్యూస్ఇం దిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా చేయాలి.రోడ్లపై కాలువ కట్టలపై చెరువు కట్టలపై ఇండ్లు తొలగించిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలిరేషన్ కార్డు లేని అర్హులను గుర్తించి ఇండ్లను మంజూరు చేయాలిఅనర్హులను అర్హులుగా చేస్తే మరో పోరాటానికి సిద్ధం: యల్క సోమయ్య గౌడ్ స్థానిక ఫణిగిరిగుట్ట వద్ద పేదల కొరకు నిర్మిస్తున్న ఇండ్లను నాణ్యతతో నిర్మించాలని ఫణిగిరి గుట్ట ఇండ్ల సాధన కమిటీ అధ్యక్షులు యల్క సోమయ్య గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం హుజూర్నగర్ ఆర్డిఓ వి శ్రీనివాసులు కు తదితర సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ. సుమారు 11 సంవత్సరాలుగా పట్టణంలో సొంత గూటి కోసం నిరీక్షిస్తున్న పేదలకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయబోతుందని కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారని, వారి ఆశలు అడియాశలుగా మారుతున్న పరిస్థితులు పేదలను ఆందోళనకు గురి చేస్తున్నాయని పట్టణంలో అర్హులను గుర్తించేందుకు నిర్వహిస్తున్న సర్వే పారదర్శకంగా చేపట్టాలని అర్హులను వదిలేసి అనర్హులకు సర్వే నిర్వహిస్తున్నారని అర్హత కలిగిన ఏ పేద కుటుంబానికి అన్యాయం చేయొద్దని కచ్చితంగా సర్వే నిర్వహించాలని, గత ప్రభుత్వం అభివృద్ధి పేరుతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇండ్లను కాలువ కట్ట పై చెరువు కట్టలపై ఉన్న ఇండ్లను నిర్ధాక్షణంగా కూల్చిన అర్హత కలిగిన వారికి ఇండ్ల మంజూరులో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, సర్వే నిర్వహిస్తున్న అధికారులు రేషన్ కార్డు లేదని సర్వే చేయుటలో నిర్లక్ష్యం వహిస్తున్నారని గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వని కారణంగా అనేక నూతన వధూవరులకు రేషన్ కార్డులేక తల్లిదండ్రుల కార్డు నుండి తొలగించిన మరల కార్డులు ఇవ్వని పరిస్థితి లేకపోలేదు వీటన్నిటిని పరిగణలోకి తీసుకొని రేషన్ కార్డు లేని వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని, ప్రస్తుతం నిర్మిస్తున్న ఇండ్లు నాణ్యతతో నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సాధన కమిటీ కార్యదర్శి మందడి విశాల సభ్యులు ఉపతల వెంకన్న నందిపాటి సైదులు నకిరే కంటి నాగరాణి బర్రింకల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# లింగమంతుల స్వామి జాతర ప్రణాళికలు సిద్ధం చేయాలి

**- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**





సూర్యాపేట డిసెంబర్ 18 నిజం చెపుతాం:శ్రీ లింగమంతుల స్వామి జాతర ఏర్పాట్లకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. బుధవారం ఉదయం సూర్యాపేట 5 వార్డులోని శ్రీ లింగమంతుల స్వామి దేవాలయాన్ని ఆదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ ఫిబ్రవరి 2025 సంవత్సరంలో జరుగు శ్రీ లింగమంతుల స్వామి జాతర ఫిబ్రవరి 2 తారీఖు దిష్టి పూజ నిర్వహిస్తారని, ఫిబ్రవరి 16, 17, 18, 19 ,20, తేదీలలో జాతర నిర్వహించబడుతుందని కలెక్టర్ తెలిపారు. జాతర ఏర్పాట్ల కొరకు ప్రతి కార్యక్రమానికి ఒక ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేయాలని, అధికారులు జాతర సజావుగా నిర్వహించడానికి కావలసిన పనుల అంచనా విలువలను సిద్ధం చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జాతర జరుగు అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల ఏర్పాటు ఉండాలని ,పర్యవేక్షణకు ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్స్ గుడి పైన క్రింద ఏర్పాటు చేయాలని తెలిపారు. అన్ని ప్రాంతాలను కవర్ చేస్తూ పబ్లిక్ ఎటస్టెషన్ సిస్టం ఏర్పాటు చేయాలని చెప్పారు. జాతరలో పనిచేసే సిబ్బంది అందరికీ పాసులు ఉండాలని కలెక్టర్ తెలిపారు. వాలంటీర్స్ అందరికీ పోలీస్ అప్రూవల్ కార్డ్స్ ఉండాలని తెలిపారు. దేవాలయం వద్ద ప్రోటోకాల్ కొరకు ఒక అధికారిని నియమించాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ప్రత్యేక అధికారులు వచ్చినప్పుడు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు కొరకు ఒక అధికారి నియమించాలని తెలిపారు. డ్రింకింగ్ వాటర్ నిరంతరంగా ప్రజలకు అందేలా ఏర్పాట్లు ఉండాలని డ్రింకింగ్ వాటర్ వద్ద సోప్ పీట్స్ సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ పరంగా టెంపుల్ ఏరియా , చుట్టూ ఉన్న భూములకు సంబంధించిన మ్యాప్ ను సిద్ధం చేయాలని తెలిపారు. రెవెన్యూ, పోలీస్ అధికారులు సమన్వయంతో పార్కింగ్, ప్రదేశాలు ఎగ్జిబిషన్ ప్రదేశాలు భోజనాలు చేయు ప్రదేశాలను గూగుల్ స్కెచ్ తయారుచేసి అందించాలని తెలిపారు. గుడి పైన ఏర్పాట్లను దేవాదాయ శాఖ ,గుడి కింద ప్రాంతాలను మున్సిపల్ అధికారులు ఏర్పట్లు పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు ఆర్ అండ్ బి అధికారులు గుడి పక్కన గల కోనేరుకు, గుడి చుట్టూ ఉన్న రహదారులకు బారికేట్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దేవాలయం పైన జాతర చుట్టుపక్కల రహదారులకు సుందరీకరణ చేయాలని, కోనేరు వద్ద లైటింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రాంతాలలో సెక్యూర్ లైటింగ్ ఉండాలని తెలిపారు. ప్రాంతాలవారీగా ,ప్రదేశాల వారీగా ట్రాన్స్ఫర్మర్ ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. జాతర జరుగు సమయంలో ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుటకు పారిశుధ్య కార్మికులు పైన దేవాదాయ శాఖ వారు, గుడికి క్రింద మున్సిపల్ మరియు ఎంపీడీవోలు చూడాలన్నారు. జాతర కు వచ్చు అన్ని రహదారులను పంచాయతీరాజ్ శాఖ అధికారులు పరిశీలించి సిద్ధం చేయాలన్నారు. దేవాలయం వద్ద గుడి పైన హెల్త్ క్యాంప్ గుడి క్రింద భాగంలో కూడా ఒక హెల్త్ క్యాంపు ఏర్పాటు , ఎపడమిక్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు తేలిపారు. దేవాలయానికి, పరిసర ప్రాంతానికి మంచి రంగులు వేయాలని అలాగే గుడి పైన జాతర గుర్తుగా బెలూన్ ప్రదర్శించాలన్నారు. గుడి పైన చలవ పందిళ్లు ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ అధికారులకు కలెక్టర్ తెలిపారు. శ్రీ లింగమంతుల స్వామి జాతర విజయవంతం కావడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకిడ్బందీగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఏ సులోచన, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఐదవ వార్డు కౌన్సిలర్ భాష, డిఎస్పి రవి, ఈవో కుశలయ్య, ఆలయ పూజారులు శ్రీశైలం ,శ్రీను ,తాసిల్దార్ కృష్ణయ్య, ఆర్ ఐ శ్రీధర్, మిషన్ భగీరథ అధికారులు ఇంట్రా శ్రీనివాస్ ,గ్రిడ్ అధికారి అరుణాకర్ రెడ్డి, ఎంపీడీవోలు, అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

# దేశంలో సిపిఐ ది ఘనమైన చరిత్ర...

**- ఈనెల 30న నల్గొండలో జరిగే 100 వసంతాల ఉత్సవాలను జయప్రదం చేయండి**

**- సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు**

సూర్యాపేట ప్రతినిధి డిసెంబర్ 18 నిజం చెపుతాం:భారతదేశంలో సిపిఐ పార్టీ ఘనమైన చరిత్ర అని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో పట్టణ కౌన్సిల్ సమావేశం దంతాల రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పాల్గొని మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర సంగ్రామంలో అగ్రభాగాన నిలబడి జైలు జీవితాలు అనుభవించి ప్రాణ త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ ది అని కొనియాడారు. ఆనాటి నుండి నేటి వరకు ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన ఘనత సిపిఐ పార్టీకి ఉందని ఆయన అన్నారు. ఈనెల 26 కు పార్టీ పుట్టి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా డిసెంబర్ 30న నల్లగొండలో ఉమ్మడి జిల్లా భారీ బహిరంగ సభ వేడుకలకు భారీగా కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. నేడు మతోన్మాదులు , విచ్ఛిన్న కార శక్తులు భారి నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి యువతరం పై ఉన్నదని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో పట్టణ కార్యవర్గ సభ్యులు దోరపల్లి శంకర్, చామల అశోక్ కుమార్, చివ్వెం మండల కార్యదర్శి ఖమ్మం పట్టి రాము, జి రాజారామ్, పట్టణ కౌన్సిల్ సభ్యులు ఎండి పాషా, పెండ్ర కృష్ణ, ఎడెల్లి శ్రీకాంత్, వాడపల్లి వెంకన్న, వాడపల్లి గోపి, తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు శాస్త్రీయ దృక్పధాన్ని పెంపొందించుకోవాలి

**- సూర్యాపేట యం ఈ ఓ శేషగాని శ్రీనివాస్ గౌడ్**

సూర్యాపేట ప్రతినిధి డిసెంబర్ 18నిజం చెప్పాతా%శీ% విద్యార్థులు సైన్స్ టాలెంట్ టెస్టులు , సెమినార్లలో తరచుగా పాల్గొంటూ శాస్త్రీయ దృక్పధాన్ని పెంపొందించుకోవాలని సూర్యాపేట మండల విద్యాధికారి శేషగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని బాల భవన్ లో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ కు ముఖ్య అతిధిగా హాజరై, పరీక్షను ఆరంభించిన సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పలు సైన్స్ సెమినార్లు, వ్యాస రచన, వక్తృత్వ పోటీలు, టాలెంట్ టెస్ట్ లలో పాల్గొనడం ద్వారా సైన్స్ పట్ల ఆసక్తి నెలకొనడమే కాక శాస్త్రీయ దృక్పథం కూడా పెంపొందుతుందన్నారు. బయోలాజికల్ సైన్స్ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిలకర శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ టిబియస్ఎఫ్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ప్రతి సంవత్సరం ఈ పోటీలు నిర్వహిస్తూ వారిలో పోటీ తత్వాన్ని పెంపొందించడమే కాక సైన్సు పట్ల జిజ్ఞాస ను కలుగచేస్తుందన్నారు. పరీక్ష అనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన శ్రీహర్షిత - ఇమాంపేట మోడల్ స్కూల్, రాజేశ్ - నేరేడుచర్ల బీసీ గురుకుల పాఠశాల, మనీషా - పెద నెమిల ఉన్నత పాఠశాల, అబీబ్ - అనంతగిరి ఉన్నత పాఠశాలల విద్యార్థులకు సూర్యాపేట బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగ రాణి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, లక్ష్మీ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# మాదిగలం మరో ఉద్యమానికి సిద్ధం కావాలి

**- జనవరి 19న జరిగే మాదిగల గర్జన సభను విజయవంతం చేయాలి-**

**- ఏబిసిడి వర్గీకరణ వెంటనే అమలు చేయాలి-**

**- ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు మాదిగ**

కోదాడ, డిసెంబర్ 18 (నిజం చెపుతాం)ఎస్సీ వర్గీకరణకై మాదిగలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ దక్షిణా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లెటి లక్ష్మణ్ మాదిగలు అన్నారు.బుధవారం కోదాడ పట్టణంలో ఈనెల 13 నుంచి కోదాడ నియోజకవర్గంలో మాదిగలను చైతన్యపరిచేందుకు చేపట్టిన బైక్ ర్యాలీ ముగింపు సందర్భంగా పట్టణంలో అంబేద్కర్ కాలనీ నుండి భారీ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం బాధాకరమన్నారు.వర్గీకరణ చేసిన తర్వాతనేఉద్యోగ నియామకాలు చేపట్టాలని ప్రస్తుతం శాసనసభ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా వర్గీకరణను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జనవరి 19న జరిగేమాదిగల గర్జన సభకు గ్రామస్థాయి నుండి మాదిగలంతా ఐక్యమై తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ బాణాల అబ్రహం,పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ, కౌన్సిలర్ గంధం యాదగిరి, కంభంపాటి శ్రీను, గంధం పాండు, రంగయ్య, పిడమర్తి బాబురావు, ఏర్పుల శ్రావణ్,విజయభాస్కర్, ముక్కంటి, వెంకటనారాయణ, కందుకూరి నాగేశ్వరరావు, స్వామి, ప్రసాద్, కొత్తపల్లి నరహరి, పంది వెంకటి,వినయ్, చంటి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాస్థాయి క్రాస్ కంట్రీ పోటీల ఎంపిక



మంచిర్యాల జిల్లా (నిజం చెబుతాం) డిసెంబర్ 18మంచిర్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం 18 తారీఖున గవర్నమెంట్ డిగ్రీ కళాశాల మంత్రాల యందు జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ ఎంపిక పోటీలు జరిగినట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సాంబమూర్తి మూర్తి గారు చైర్మన్ కే సంపత్ రెడ్డి గారు ప్రధాన కార్యదర్శి ఈ మారయ్య గారు ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ పోటీలకు ఉమ్మడి జిల్లా ఒలంపిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి రఘునాథ్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజరై యొక్క పోటీలను ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ క్రీడలకారులకు క్రీడలలో ఎంత భవిష్యత్తు ఉందని యువత అంతా కూడా క్రీడలు ఆడాలని క్రీడల ద్వారా ఉద్యోగ అవకాశాలు ఎన్నో ఉన్నాయని కాబట్టి క్రీడలను ఒక హంబిషన్ గా ఎన్నుకోవాలని క్రీడాకారులను ఉద్దేశించి వారు మాట్లాడారు అదేవిధంగా అథ్లెటిక్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బి బాబురావు గారు కార్యదర్శి పి శ్రీధర్ గారుపాల్గొన్నారు ఈ యొక్క పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను నాగర్ కర్నూలు జిల్లా వనపర్తి లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తున్నట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి

## స్థానిక సంస్థల రిజర్వేషన్లు మార్పు | ఇక ఐదేళ్లకు ఒకసారి చేంజ్

సూర్యాపేట ప్రతినిధి డిసెంబర్ 18 నిజం చెపుతాం: గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఐదేండ్లకోసారి రిజర్వేషన్లు మారనున్నాయి. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, జడ్పీ చైర్మన్ల రిజర్వేషన్లు ప్రస్తుత ఎన్నికల్లో చేంజ్ కానున్నాయి.రిజర్వేషన్లు వరుసగా రెండు సార్లు కాకుండా ఒకే సారి ఉండే విధంగా పంచాయతీరాజ్చట్టం 2018లో ప్రభుత్వం మార్పులు చేసింది. ఇద్దరి కన్నా ఎక్కువ మంది పిల్లలు ఉన్న వారు సైతం గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు సోమవారం అసెంబ్లీలో మూడు గంటల పాటు జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నది.




### ప్రతి సారీ రిజర్వేషన్లు మార్పు ...

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలలో రాష్ట్ర ప్రభుత్వం మార్పులు చేసింది. ఇప్పటి వరకు ఒక సారి రిజర్వేషన్ ఖరారు అది పదేండ్ల పాటు (రెండు టర్ములు) కొనసాగేది. కానీ ప్రస్తుత ప్రభుత్వం దానిని ఒక టర్మ్‌కు కుదించింది. దీని ప్రకారం ప్రతి ఐదేండ్లకోసారి రిజర్వేషన్లు మారనున్నాయి. రిజర్వేషన్‌ను ఒక సారరే (ఒక టర్మ్) అమలు చేయాలని వినతులు వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు చట్టానికి ప్రతిపాదించిన సవరణలకు కేబినెట్‌ఆమోదం తెలిపింది. చట్ట సవరణతో గ్రామీణ ప్రాంతాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ, జడ్పీ చైర్మన్‌లకు సంబంధించిన అన్ని రిజర్వేషన్లు మారనున్నాయి.

### ఇద్దరి కన్నా ఎక్కువ మంది పిల్లలున్నా పోటీ ....

ఇద్దరు కన్నా ఎక్కువ మంది పిల్లలు ఉన్న తల్లిదండ్రులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇప్పటి వరకు అనుమతి లేదు. దీంతో ముగ్గురు, అంత కన్నా ఎక్కువగా పిల్లలున్న వారు పోటీ చేసేందుకు అనర్హులుగా ఉండేవారు. అలాంటి వారికి సైతం ఎన్నికల్లో పోటీకి అవకాశం కల్పించాలని కొంత కాలంగా వినతులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో చట్టానికి ప్రభుత్వం సవరణలు చేసింది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంత మంది పిల్లలు ఉన్నా పోటీ చేయవచ్చు.

### ప్రతి మండలానికీ కనీసం ఐదు ఎంపీటీసీ స్థానాలు ...

ప్రతి మండలంలో కనీసం ఐదుగురు ఎంపీటీసీ సభ్యులు ఉండేలా ప్రభుత్వం చట్టానికి సవరణలు తీసుకొచ్చింది. ఈ నిర్ణయం ద్వారా తక్కువ జనాభా ఉన్న గ్రామీణ మండలాల్లోనూ కనీసం ఐదుగురు ఎంపీటీసీ సభ్యులు ఉండనున్నారు. ఎంపీపీ ఎన్నిక సమయంలో ఎలాంటి సమస్య రాకుండా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల్లో ఓటరు జాబితాలో ఓటరు చేరడానికి అర్హత తేదీని సైతం మార్చారు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకునేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రతి ఏడాదికి ఒకసారి అవకాశం కల్పించేది. కానీ తాజాగా ఏప్రిల్, జూలై, అక్టోబరు ఒకటో తేదీని (ఏడాదిలో మూడు సార్లు) అర్హత తేదీగా మార్చారు. కేంద్ర ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా చట్టంలో మార్పులు చేశారు.

### సర్పంచ్‌లను తొలగించేందుకు కలెక్టర్లకు మరిన్ని పవర్స్...

సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లను తొలగించే విషయంలో కలెక్టర్‌లకు మరిన్ని అధికారాలు ఇస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకున్నది. దీనితో పాటుగా అనర్హత వేటు వేసే విషయంలోనూ చట్ట సవరణ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ఖర్చు, ఈవీఎంలు, బ్యాలెట్బ్యాక్సుల వినియోగం విషయంలోనూ చట్ట సవరణకు ఆమోదం తెలిపారు. వీటితో పాటుగా అసెంబ్లీలో ఆమోదించనున్న పలు బిల్లులకూ కేబినెట్ ఆమోదం తెలపనున్నది. ఓఆర్ఆర్లోపలి 51 గ్రామ పంచాయతీలను దగ్గర్లోని మున్సిపాలిటీల్లో వీలినం చేయడం, హైడ్రా చట్టానికి సైతం కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## వీధి కుక్కల దాడిలో గొర్రె పిల్లలు మృతి



వెల్గటూర్ డిసెంబర్ 18(నిజం చెపుతాం ) ఉమ్మడి వెల్గటూర్ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన సంకటి మల్లయ్య కు చెందిన గొర్రెల మంద కొసం నిర్మించుకున్న రేకుల షెడ్ ఉదయం గొర్రె పిల్లలను రేకుల షెడ్ లో ఉంచి,గొర్రెల మందను మేత కోసం తిసుకొని వెళ్లినారు, మద్యాహ్నం ఎవరు లేని సమయంలో వీధి కుక్కలు రేకుల షెడ్ లొకి దూరి గొర్రె పిల్లలపైన దాడి చేయడంతో 20 గొర్రెపిల్లలు మృతి చెందాయి. యజమాని వెటర్నరీ అధికారులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి పరిశీలించగా అప్పటికె గొర్రెపిల్లలు చనిపోయాయని చెప్పగా యజమాని బోరున విలపించాడు.

## గ్రామస్థాయి నుండి క్రీడాకారులను వెలికి తీయడమే చీఫ్ మినిస్టర్ కప్ లక్ష్యం

**- జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చెస్ క్రీడలు ప్రారంభం**
**- పాల్గొన్న జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్, సీఎం కప్ జిల్లా క్రీడల ఇంచార్జ్ ఆదాం బాబా**

సూర్యాపేట ప్రతినిధి డిసెంబర్ 18 నిజం చెపుతాం:గ్రామస్థాయి నుండి క్రీడాకారులను వెలికి తీయడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా చీఫ్ మినిస్టర్ కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా చీఫ్ మినిస్టర్ కప్ క్రీడలు ఇంచార్జి ఆదాం బాబా, జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ లు తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి చెస్ క్రీడలను వారు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత చదువుల్లో రాణించాలంటే తప్పనిసరి క్రీడలను అలవర్చుకోవాలన్నారు. ముఖ్యంగా చెస్ క్రీడ మెదో సంపత్తితో ఆడటం జరుగుతుందని చెస్ క్రీడ ల ఏదో సంపత్తి పెరిగి చదువులో రాణిస్తారు అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెస్ క్రీడలకు ఎంతో అభినావ సంబంధం ఉందని మేకల అభినవ్ చెస్ క్రీడల్లో రాణించారని జాతీయస్థాయిలో రాణించారు అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా చెస్ ఆటల్లో భారతదేశం ముందు వరసలో ఉందని కొనియాడారు. చెస్ లో ప్రపంచ విశ్వ విధేత గా విశ్వనాథన్ ఆనంద్ తో ఐదు సార్లు గెలుపొందారు అని అన్నారు. వారి తర్వాత భారత సంతతికి చెందిన గుకేష్ చెస్ పోటీల్లో ప్రపంచ రికార్డు సాధించడం గర్వకారణం అన్నారు. జిల్లావ్యాప్తంగా చెస్ క్రీడలను అభివృద్ధి చేస్తున్న గండూరి కృపాకర్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ గోలి పద్మ జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ లో దే సతీష్ కోశాధికారి మురళి నల్గొండ జిల్లా చెస్ కార్యదర్శి కరుణాకర్ రెడ్డి పీడీలు విశ్వజ్ఞ చారి, వెంకటేశ్వర్లు రామ్మోహన చారి, విజయ్ కుమార్ నాగేందర్ ఉపాధ్యాయురాలు అరుణ భారతి ,బిక్షం, వెంకటేష్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





## సంపూర్ణ అభియాన్ పై సమీక్షించిన కలెక్టర్...



నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18 ( నిజం న్యూస్) కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఈ నెల 26 న జిల్లాలోని నర్వ మండలంలో పర్యటిస్తున్న సందర్భంగా మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో కలెక్టర్ సిక్తా పట్నాయక్ విద్యా, వైద్య, సంక్షేమ, వ్యవసాయ, భూగర్భ జల శాఖ అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ నీతి అయోగ్ సూచించిన రంగాలలో ఇప్పటి వరకు సాధించిన ప్రగతి గురించి ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. శాఖల వారీగా అన్ని నివేదికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా సంపూర్ణత అభియాన్ కార్యక్రమాల అమలు తీరు పై కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి సమీక్షిస్తారని, అధికారులు ప్రగతి నివేదికలను తయారు చేసుకుని సిద్ధంగా ఉండాలన్నారు. విద్య, వైద్య, సంక్షేమ శాఖల పనితీరు సంతృప్తి పరంగా ఉన్నా, వ్యవసాయ శాఖ చేపట్టాల్సిన మట్టి నమూనాల సేకరణ ఎందుకు జరగలేదని కలెక్టర్ డి ఏ ఓ జాన్ సుధాకర్ ను ప్రశ్నించారు. స్పందించిన డీఈవో ప్రస్తుతం రైతులు పొలాల్లో పంటలు వేశారని, మట్టి నమూనాలను సేకరించడం సాధ్యం కాదని తెలిపారు. దీనిపై క్లారిటీతో ఉండాలని కలెక్టర్ డి ఏ ఓ కు సూచించారు. సమీక్షలో ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, డిఆర్డిఓ మొగులప్ప, డీపీఓ కృష్ణ, డిఇఓ గోవిందరాజులు, భూ గర్భజల శాఖ అధికారిని రమాదేవి, జిల్లా వైద్యాధిక శాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, డాక్టర్ శైలజ, జి సి డి ఓ పద్మనలిని, డి డబ్ల్యు ఓ జయ, నర్వ ఎంపీడీఓ, సిడిపిఓలు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే తీర్చాలి







**- తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతరావు.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18 (నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత ఎనిమిది రోజులుగా సమ్మెకు బైఠాయించిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు జిల్లా కేంద్రంలో మున్సిపల్ పార్క్ దగ్గర ధర్నా చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు మంగళవారం తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతరావు,టీఎస్ యూ టీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేణుగోపాల్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతరావు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాన్ని జీవో 16 పై గౌరవ హైకోర్టు తీర్పును సాకు చూపిస్తూ వీళ్ళని రెగ్యులర్ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఇందులో పనిచేసే ఉద్యోగులందరూ అన్ని యోగ్యతలు ఉన్నవారని మరియు వారు రోస్టర్ ద్వారా సెలెక్ట్ అయినవారు అని వీళ్లను చాలా సులభంగా రెగ్యులర్ చేయొచ్చని కావున ప్రభుత్వం కాలయాపన చేయకుండా వీరందరినీ కూడా రెగ్యులర్ చేయాలని కోరారు.వేణుగోపాల్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు టీఎస్ యూ టీఎఫ్ సంఘం పూర్తి మద్దతు ఉందని వారి న్యాయమైన కోర్కెలు ప్రభుత్వం తీర్చాలని వెంటనే తీర్చాలని కోరారు.ఈ సందర్భంగా కృష్ణ కస్తూర్బా ఎస్ ఓ శాలిని మాట్లాడుతూ మేము ఉద్యోగులందరం సమ్మె లో ఉన్నామని కానీ కొందరు ఆన్లైన్ లో పాఠాలు బోధిస్తున్నట్టు ప్రభుత్వానికి నివేదిక పంపిస్తున్నారు కానీ మేము ఎలాంటి పాఠాలు బోధించటం లేదని అన్నారు. అలాగే ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి రెగ్యులరైజ్ చేయాలని మేము ఒక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒక కళాశాల ప్రిన్సిపల్ చేసే డ్యూటీ మేము చేస్తున్న మన్నారు.ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎల్లాగౌడ్, గౌరమ్మ,విజయ,శాలిని,రాజ్యలక్ష్మి, మహిపాల్, రాజు, రాజశేఖర్, మనోహర్,నవీన్,నరేష్ లు పాల్గొన్నారు.

## చిన్నబిరవల్లి, కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



బోనకల్ డిసెంబర్ 18 . నిజం చెపుతా%శీ%: మండల పరిధిలో గల చిన్నబిరవల్లి గ్రామపంచాయతీ నందు సంగేపు సీతారాములు ఇటీవల అనారోగ్యానికి గురై ఆపరేషన్ చేయించుకున్నాడు అతనికి గ్రామ కాంగ్రెస్ కమిటీ తరపున ధైర్యం ఇస్తూ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది అంతేకాకుండా గ్రామ కాంగ్రెస్ కమిటీ తరపున వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం సిఫార్సు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గత్తం బాలరాజు, క బూసి శివాజీ, చంద్ర వెంకట్రావు, మర్సకట్ల సంజీవరావు, బుద్ధ భూపాల్, ఖమ్మంపాటి యోహాన్, సోమ కిషోర్ మొదలగు వారు పాల్గొన్నారు

## విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాప్తి- నివారణ పై అవగాహన, పోస్టర్ మేకింగ్ పోటీలు..

నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18 ( నిజం న్యూస్) నారాయణపేట జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ఎయిడ్స్ కారకాలు -వ్యాప్తి నివారించుటకు ఆవలంబించవలసిన జీవన మార్గాలు మరియు ఆరోగ్యకరపు అలవాట్లుఅనే అంశంపై జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న సింగారం కూడలి దగ్గర గల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో మంగళవారం పోస్టర్ మేకింగ్ కాంపిటీషన్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని ఎయిడ్స్ అరికట్టుటకు విభిన్నమైన ఆలోచనలతో పోస్టర్లను తయారు చేసి ప్రదర్శించటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు మాట్లాడుతూ విద్యార్థులు ఎయిడ్స్ లాంటి ప్రమాదకరమైన వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండి పరిసరాలను చైతన్యం చేసే బాధ్యతతో ఉండాలని సూచించారు. డి ఆర్ డి ఓ మొగులప్ప మాట్లాడుతూ విద్యార్థులకు సమాజంలో ప్రమాదకరమైన పరిస్థితులు వాటి కారణాలు పట్ల పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. డీఎస్ఓ భాను ప్రకాష్ మాట్లాడుతూ పోటీలో పాల్గొన్న విద్యార్థుల అభినందించారు. అలాగే విద్యార్థులు ఇక్కడ తెలుసుకున్న విషయాలన్నింటినీ పాఠశాలలోని విద్యార్థులతో పంచుకుని వారు కూడా అవగాహన కలిగేలా చూడాలని తెలియజేశారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏ ఎం ఓవిద్యాసాగర్ మాట్లాడుతూ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తూ గెలుపోటములతో సంబంధం లేకుండా ఎయిడ్స్ అనేటటువంటి వ్యాధికి కారకాలను అందరూ తెలుసుకుని వాటిపట్ల జాగ్రత్తతో వ్యవహరిస్తూ సమాజంలో చైతన్యం పెరిగేలా విద్యార్థులు తమ తోటి వారికి కుటుంబాలకు తెలియజేస్తూ ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకోవాలని సూచించారు.అలాగే ఎస్ ఎస్ కె మేనేజర్ కార్తీక్ విద్యార్థులకు ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు.పోస్టర్ మేకింగ్ పోటీ నిర్వహణ ను సెక్టోరల్ ఆఫీసర్ నాగార్జున రెడ్డి పర్యవేక్షించారు. చివరలో గెలుపొందిన విద్యార్థులకు డీఈవో గోవిందరాజులు బహుమతులను ప్రధానం చేశారు. మొదటి బహుమతి జడ్పీహెచ్ఎస్ గుడేబల్లూరు కు చెందిన విద్యార్థిని బి శ్రావణి 9వ తరగతి, ద్వితీయ బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ చిన్న పోర్ల విద్యార్థిని కీర్తన 9వ తరగతి గెలుపొందారు. కార్య క్రమంలో కనకప్ప,వెంకటేష్, సంతోష్ మాణిక్యప మరియు వివిధ పాఠశాలల యొక్క సైన్స్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## చర్ల మార్కెట్ కమిటీ పదవిపై.. పత్రికల్లో వస్తున్న కథనాలపై ఖండన



**- టీపీసీసీ స్టేట్ సభ్యులు.. నల్లపు**

చర్ల డిసెంబర్ 18( నిజం న్యూస్) చర్ల మార్కెట్ కమిటీ పదవిపై ఓ పత్రికలో వస్తున్న కథనాలు అవాస్తవాలని దానిని కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందని ఆ పార్టీ టిపిసిసి స్టేట్ సభ్యులు నల్ల దుర్గాప్రసాద్ తెలియజేశారు మండలం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా టిపిసిసి స్టేట్ నెంబర్ నల్లపు దుర్గాప్రసాద్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చీమలమర్రి మురళి కృష్ణ ఆధ్వర్యంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సభ్యులంతా కలిసే పనిచేస్తున్నారని పత్రికలలో వచ్చే కథనాలు అవాస్తవమని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అంతా ఒక తాటిపై పనిచేస్తున్నారని ఈ విషయం మీడియా మిత్రులు గమనించాలని తెలిపారు చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి విషయంపై వస్తున్న కథనాలను చర్ల మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలియజేశారు ఎటువంటి సమస్య వచ్చిన అధిష్టానం మేరకు జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్. పొదెం, వీరయ్య గారు భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు గారి నిర్ణయం మేరకు త్వరలో చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి విషయం త్వరలో ప్రకటిస్తారని తెలియజేశారు. ఎటువంటి గ్రూపులు లేవని కాంగ్రెస్ పార్టీ అంతా మమేకమై కలిసికట్టుగా పనిచేస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి. నాయకులు మడకం పద్మ. విజయ్ నాయుడు ఇర్ఫా శీను పొగాకు సత్తిబాబు కుమార్ వెంకట్ వెంకటేశ్వర్లు భాస్కర్ రాజా సర్కార్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## మీకు తోడుగా మేమున్నాం

**- కుటుంబాలను పరామర్శించిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క**



బోనకల్. డిసెంబర్ 18. నిజం చెపుతాం:తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క, సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మల్లు నందిని విక్రమార్క బోనకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు మరీద్ శీను తండ్రి కొద్ది రోజుల క్రితం వ ు ం ో ణ ి ం చా ు ం ు . బుధవారంవారి కుటుంబాన్ని పరామర్శించే మీకు కాంగ్రెస్ పార్టీ మేము తోడుగా ఉన్నాను అని ధైర్యం చెప్పారు, అనంతరం గూగుల్ చందు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమములో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు గారు, పిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సాయి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వేదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మ తోట జనప్రియ కుమార్, జిల్లా నాయకులు బిపి నాయక్, ధనుష్, బండి పవర్ తదితరులు పాల్గొన్నారు...

## మాథ్స్ మరియు సైన్సు ఒలింపియాడ్ లో బ్రిలియంట్ విద్యార్థుల ప్రతిభ



భద్రాచలం డిసెంబర్ 18 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థినీ విద్యార్థుల లో మాథ్స్ మరియు సైన్స్ కు సంబంధించి ప్రతిభను వెలికి తీసేందుకు ఎస్.ఆర్.ఎఫ్. ఒలింపియాడ్ వారుప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మ్యాథ్స్ సైన్సు ఒలింపియాడ్ పరీక్షలో బ్రిలియంట్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి రెండవ రౌండ్ కు ఎంపికైనట్లు బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్:బి ఎన్ ఆర్ తెలియజేసారు. నవంబర్ 12 న నిర్వహించిన మాథ్స్ మరియు సైన్సు ఒలింపియాడ్ మొదటి రౌండ్ పరీక్ష లో తమ విద్యార్థులు పాల్గొని పరీక్ష రాయడం జరిగింది అన్నారు. నిన్న వెలువరించిన ఫలితాల్లో రెండవ రౌండ్ అయినటువంటి మాథ్స్ మరియు సైన్సు పరీక్షకు తమ విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయం అన్నారు .ఈ సంధర్భంగా బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్: బి ఎన్ ఆర్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించి భవిష్యత్తు లో కూడా మంచి ఫలితాలను సాధించాలని కోరారు.

# దివ్యాంగులకు చేయూత....

**-ఎలక్ట్రికల్ త్రీ వీలర్ వాహనాలకు బ్యాటరీలు అందుచేత**
**- ఆనందం వ్యక్తం చేసిన దివ్యాంగులు**
**- సమాచారం గ్రూప్ సభ్యులకు ప్రశంసలు వెల్లువ**

భద్రాచలం డిసెంబర్ 18 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంపట్టణంలోని దివ్యాంగురాలు అయినా తెల్లప్రగడ శేష కుమారి,నల్లభోతుల రాణి లకు ప్రభుత్వం గత రెండు సంవత్సరాల క్రితం త్రీ వీలర్ ఎలక్ట్రికల్ వెహికల్స్ పంపిణీ చేయగా అవి పంపిణీ చేసిన రెండు నెలలకే బ్యాటరీస్ కాలిపోవడం జరిగింది. ఆర్థిక స్తోమత లేనందువలన కొత్త బ్యాటరీలు కొనలేక వాహనాలు మూలనబడ్డాయి. దీంతో వాహనాలు లేక బయటకు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని సమాచారం వాట్సాప్ గ్రూపులో తెలపగానే..స్పందించిన సభ్యులు 15000/- రూపాయలు ఫోన్ పే ద్వారా భ్రాతృత్వం చాటుకున్నారు. ఆ నగదుతో 4 కొత్త బ్యాటరీస్ కొనడం జరిగింది.బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద



కొత్త బ్యాటరీలను చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ కార్యదర్శి కంభంపాటి సురేష్,ప్రముఖ వ్యాపారవేత్త యశోద నగేష్ గార్ల చేతుల మీదుగా తెల్లప్రగడ శేష కుమారి, నల్లభోతుల రాణి లకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చేగొండి శ్రీనివాసరావు, యశోద పరివర్తన వ్యవస్థాపకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ వాల్మీకి, కోకిరాల రవి, మీసాల గోపి, సమాచారం గ్రూప్ అడ్మిన్ రాజా కిరణ్ (కిరణ్ ఫ్లెక్స్) తదితరుల పాల్గొన్నారు.

## మైనారిటీలు మహిళలు కుట్టుమిషన్ల కోసం దరఖాస్తు చేసుకోండి...

భద్రాచలం డిసెంబర్ 18 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మైనారిటీ మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలని లక్ష్యంతోఇందిరమ్మ మహిళా శక్తి పథకంలో భాగంగా రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు పొందడానికి గాను జిల్లాలోని మైనార్టీ వర్గాలకు చెందిన మహిళలు ఈనెల 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని. భద్రాచలం కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె అలీమ్,అటవీశాఖ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య క్యాంపు కార్యాలయం నందు బుధవారం జరిగిన సమావేశంలో తెలియపరిచారు.ఈ యొక్క పథకానికి దరఖాస్తు చేసుకునేవారు 18 సంవత్సరాల నుండి 55 సంవత్సరాలు వరకు అర్హులు.ఆధార్ కార్డు. రేషన్ కార్డుతో పాటు కనీస విద్యార్హత ఐదవ తరగతి కలిగి ఉండాలి.తెల్ల రేషన్ కార్డు లేదా ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలి.ఇవి లేని వారు గ్రామీణ ప్రాంతాల వారైతే 150.000 లోపు పట్టణ ప్రాంతాల వారైతే రెండు లక్షల లోపు ఆదాయ ధ్రువీకరణ పత్రం స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి పొంది.అదేవిధంగా గుర్తింపు పొందిన కుట్టు శిక్షణ సంస్థలు లేదా తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా టైలరింగ్ కోర్సులలో శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యత నివ్వబడుతుందని తెలియజేశారు.అర్హత కలిగిన మహిళలందరూ తమ పాస్పోర్ట్ ఫోటోతో డిసెంబర్ 31 లోపు %స్త్రశీఎఎఎం.ఎస్త్రస్త్ర.నశీజ.ఱఅ% వెబ్సైట్ నందు తమ వివరాలను నెట్ సెంటర్ ద్వారా లేదా మీ మొబైల్ లో కానీ దరఖాస్తు చేసుకోవచ్చు ఆన్లైన్ చేసుకున్న తర్వాత దాని హార్డ్




కాపీని డౌన్లోడ్ చేసుకుని సంబంధిత ధ్రువీకరణ పత్రాలను జత చేసిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు గల మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో అందజేయాలి.ఈ అవకాశాన్ని మైనార్టీ వర్గాలకు చెందిన ముస్లిం. సిక్కులు. బౌద్ధులు .జైనులు.పార్సీలు .సద్వినియోగం చేసుకోవాలని తెలియపరిచారు.ఈ అవకాశాన్నిపేద మైనారిటీ మహిళలకు విడాకులు పొందిన వారికి వి త ే ం త ే ు వ ు ల ు ఒంటరిమహిళలుఅనాధలకుతొలిప్రాధాన్యతకల్పించబడుతుందనితెలియపరిచారుఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ గౌరవ అధ్యక్షులు ఉస్మాన్. పట్టణ ప్రధాన కార్యదర్శి ఖాసిం పాషా. జాయింట్ సెక్రెటరీ సైరుద్దీన్. యాకుబ్ పాషా. సాల్మన్.సతీష్ రెడ్డి. యండి.బాబాజీపాల్గొన్నారు.

## యువత రాజకీయాల్లో రాణించాలి...




తెలుగుదేశం పార్టీ తెలుగు యువత నాయకుడు పొగాకు జయరాం ఖమ్మం జిల్లా పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథములు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని సాయిబాబా కళ్యాణ మండపంలో తెలుగు యువత నాయకుడు భాగం రాకేష్ అధ్యక్షతన ఖమ్మం పార్లమెంటరీ స్థాయి తెలుగు యువత సమావేశం నిర్వహించడం జరిగినది. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని, పార్టీకి పునర్నిర్మాణం దిశగా అడుగులు వేస్తున్నామని యువత రాజకీయాల్లో రాణించడం ద్వారా బలమైన నాయకత్వాన్ని తయారు చేయవచ్చని,అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఎలమంచిలి శివ, రావుట్ల సత్యనారాయణ, నందమూరి సత్యనారాయణ, బాగో రమేష్ నున్న తాజుద్దీన్ తుళ్లూరు కొండలరావు పాపినేని వెంకటయ్య మందా నరేందర్ పారా వెంకటేశ్వరరావు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

**- తెలుగు యువత నాయకుడు పొగాకు జయరాం.**

బోనకల్, డిసెంబర్ 18. నిజం చెపుతాం:పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం. యువత రాజకీయాల రాణించడం ద్వారా రాబోయే తరానికి బలమైన నాయకత్వాన్ని అందించవచ్చని తెలంగాణ




## దళిత మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం



భద్రాచలం డిసెంబర్ 18 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఎంపీ కాలనీలో జరిగింది దళిత మహానాడు జిల్లా అధ్యక్షుడు పుట్టి రవి ఈ కార్యక్రమానికి పాల్గొని తరాలు మారిన యుగాలు మారిన దళితులు తలరాతలు మారట్లేదు అని గతంలో ప్రభుత్వంలో వస్తాయని ఎన్నో ఆశలు పెట్టుకున్న నిరుపేదలకి అన్యాయం జరిగిందని డబుల్ బెడ్ రూములు ఇస్తారని ఆశ పడ్డారు కానీ ఈ దళితులు బాధ ఎవరు తీర్చేది అని ఆయన ప్రశ్నించాడు రోజువారి కూలీ వెళుతూ అద్దె 4000 - 5000 రూపాయలు కట్టలేక డబల్ బెడ్ రూములు వస్తాయని ఎన్నో ఆశలు పెట్టుకుంటే అది బూడిదలో పోసిన పన్నీరు అయిందని%ఇ% ఎవరు మా గురించి ఆలకించేదని చెప్పి అయినా ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో శాంతయ్య, సామేలు ఆ రాముక, నాని తదితరుల పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలకు పాల్పడుతున్నా దొంగల ముఠా అరెస్ట్

తిరుమలాయపాలెం డిసెంబర్ 18 నిజం చెప్పుతాం న్యూస్,, తిరుమలాయపాలెం మండల పరిధిలో జరిగిన ట్రాన్స్ ఫార్మర్ దొంగతనాలకు పాల్పడిన ముఠాను చాకచక్యంగా పట్టుకున్న తిరుమలాయపాలెం పోలీసులు.ఆదివారం రోజున తిరుమలాయపాలెం సమీపంలో గల హెచ్ పి పెట్రోల్ బంక్ ప్రక్కన గల ఎయిర్టెల్ టవర్స్ ట్రాన్స్ఫార్మర్ ను పగలగొట్టి వాటిలో వుండే పాత ఇనుము మరియు కాపర్ ను దొంగిలించుటకు ప్రయత్నించి విఫలమై, ఆటోలో పారిపోయిన వారిని సీసీ పుటేజి ద్వారా క్లూ సంపాదించి ఆటో డ్రైవర్ ను మరియు వరంగల్ శివ నగర్ కు చెందిన నలుగురు మహిళలను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి వారిని విచారించగా.వారి పేర్లు 1) చిరుపాటి సాలమ్మ, దాసు 2) చిరుపాటి ఎల్లమ్మ, రాములు 3) తూరుపాటి లక్ష్మి, వెంకటయ్య 4) తూరుపాటి సునీత, రాజు వీరందరూ వరంగల్ శివనగర్ కు చెందినవారు కాగా మరియు వీరితోపాటు ఆటో డ్రైవర్ 5) సరికిటి ఎల్లాస్వామి , రాజయ్య వరంగల్ లేబర్ కాలనీకి చెందినవాడుగా తెలిపినారు. వీరు గతంలో కూడా తిరుమలాయపాలెం మండలంలో రెండు , కూసుమంచి మండలంలో ఒకటి ట్రాన్స్ ఫార్మర్ దొంగతనం చేసినట్లుగా ఒప్పుకోవడం జరిగింది. ఇక్కడ దొంగిలించిన సొత్తుని వరంగల్ లో అమ్ముకొని సొమ్ము చేసుకోవడం జరిగింది. ఇట్టి కేసులో ఈరోజు వీరందరినీ అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టు నందు హాజరు పరిచడం జరిగింది.

## సైబేజ్ ఖుష్బూ స్కాలర్షిప్ ప్రోగ్రాం...



శేరిలింగంపల్లి, డిసెంబర్ 18 ( నిజం చెపుతాం ) : -శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గచ్చిబౌలి డి. ఎల్. ఎఫ్ బిల్డింగ్ లోని సైబేజ్ సాఫ్ట్ వేర్ కంపెనీ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా సైబేజ్ ఖుష్బు ప్రోగ్రాం ద్వారా కండ్లకోయ, మేడ్చల్ జిల్లాలో లో ఉన్న సి.ఎం.ఆర్ కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నుండి 19 మంది స్టూడెంట్స్ మరియు దుండిగల్ లో ఉన్న ఎమ్ ఎల్ అర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీలో 14 మంది స్టూడెంట్స్ బి. టెక్ మొదటి సంవత్సరం చదువుతూ ఫీజులు చెల్లించడానికి ఇబ్బంది పడుతున్న విద్యార్థిని విద్యార్థులకు 30 లక్షల 30 వేల సైబేజ్ ఖుష్బు స్కాలర్షిప్ ని వారి కాలేజీ ఫీజులు, హాస్టల్ ఫీసులు చెల్లించడానికి సైబేజ్ సాఫ్ట్ వేర్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సురేష్ మామునురు, వైస్ ప్రెసిడెంట్ పుచ్చ వెంకటేశ్వర శర్మ లు కలిసి అర్హులైన విద్యార్థులకి చెక్కులని అందచేశారు. సైబేజ్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సురేష్ మాట్లాడుతూ కష్టపడి బాగా చదువుకొని తల్లి తండ్రులకి మంచి పేరు తీసుకు రావాలని, బాగా చదివితే భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు వస్తాయని భవిష్యత్ కూడా బాగుంటుందని వారికి బి. టెక్ అయిపోయేంత వరకు 4 సంవత్సరాలు సైబేజ్ ఖుష్బు ప్రోగ్రాం ద్వారా ప్రతి సంవత్సరం స్కాలర్షిప్ ని అందిస్తామనీ తెలిపారు.. సి.ఎం.ఆర్ కాలేజ్ నుండి చంద్రశేఖర్ మరియు ఎమ్.ఎల్.ఆర్ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సైబేజ్ ఖుష్బు స్కాలర్షిప్ కోసం సి.ఎం.ఆర్ మరియు ఎం ఎల్ అర్ కాలేజీ ని సెలెక్ట్ చేసుకోవడం పేద విద్యార్థులకి స్కాలర్షిప్ అందిస్తూ ఉన్నత చదువు కోసం చేయూత నివ్వడం చాలా సంతోషకరం అని సైబేజ్ సి. ఎస్. ఆర్ హెడ్ రీతూ నతని కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. విద్యార్థులు మరియు వారి తల్లి తండ్రులు సైబేజ్ ఖుష్బు స్కాలర్షిప్ కి సెలెక్ట్ అయి స్కాలర్షిప్ అందుకున్నందుకు చాలా సంతోషించారు. అలాగే పేద పిల్లల చదువు కలలని సాకారం చేస్తున్నందుకు సైబేజ్ కంపెనీ కి సైబేజ్ సి.ఎస్.ఆర్ టీం కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఎం.ఆర్ కాలేజీ నుండి మొదటి సంవత్సరం కోర్స్ డైరెక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి, ట్రైనింగ్ హెడ్ రాజశేఖర్ రెడ్డి, సైబేజ్ కంపెనీ సీనియర్ ఎక్జిక్యూటివ్ - సి.ఎస్ ఆర్ సురేష్ అనపురపు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన వెల్లువ



మాడ్గుల డిసెంబర్ 18 (నిజం చెపుతాం): ఆమనగల్ జ్ఞాన వాహిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన చూచిరాత పరీక్షలో నాలుగు మండలాలైన ఆమనగల్, మాడ్గుల,తలకొండపల్లి,కడ్తాల్ మండలాలలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా మాడ్గుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉషశ్రీ,అపూర్వ అశ్వినీలు ద్వితీయ స్థానంలో నిలిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రశంస పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం దేవయ్య, లక్ష్మి,లేక,సాయి శీల, రామకృష్ణ,జాక్వీన్ రెడ్డి,అక్సా, జ్యోతి,సుధాకర్,రవీందర్, అజయ్ రాథోడ్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీలు కుట్టు మిషన్లకు దరఖాస్తు ఆహ్వానం

**- ఆన్ లైన్ గడువు ఈ నెల 31 వరకు.**
**- మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా.**

భద్రాచలం డిసెంబర్ 18 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలో మైనారిటీ మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో,ఇందిరమ్మ మహిళా శక్తి' పథకము లో భాగంగా రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అందిస్తున్న ఉచిత కుట్టు మిషన్లను పొందడానికి గాను జిల్లా లోని మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా తెలిపారు. బుధవారం భద్రాచలంలో స్థానిక ముస్లిం నాయకుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో యాకూబ్ పాషా మాట్లాడుతూ.ఈ యొక్క పథకానికి ధరఖాస్తుచేసుకోవాలంటే 18 నుండి 55 సంవత్సరాల వయస్సు కలిగి, ఆధార్ కార్డ్, ఓటర్ ఐడి కార్డుతో పాటు కనీస విద్యార్హత 5వ తరగతి కలిగి ఉండాలన్నారు. తెల్ల రేషన్ కార్డు లేదా ఆహార భద్రత కార్డు ఉండాలని, ఇవి రెండూ లేని వారు గ్రామీణ ప్రాంతాలలోని వారైతే రూ.1.50 లక్షల లోపు, పట్టణ ప్రాంతాలలో రూ.2 లక్షల లోపు ఆదాయ దృవీకరణ పత్రం స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి పొంది ఉండాలన్నారు. అదే విధంగా గుర్తింపు పొందిన శిక్షణా సంస్థలు, లేదా తెలంగాణ మైనారిటి ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా టైలరింగ్ కోర్సులలో శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యత నివ్వబడుతుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన మహిళలు తమ పాస్ పోర్టు ఫోటోతో డిసెంబర్ 31 లోపు %స్త్రశీఎఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% అనే వెబ్సైట్ లో తమ వివరాలను ఏదైనా నెట్ సెంటర్ లేదా ఎంన్డ్రైడ్ మొబైల్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు.ఆన్ లైన్ ప్రక్రియ అనంతరం హార్డ్



కాపీలను డౌన్లోడ్ చేసుకొని సంబంధిత దృవీకరణ పత్రాలను జతపరచి నవ భారత్ ఏరియా లోని జిల్లా కలెక్టరేట్ నందు గల మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలోఅందించాలన్నారు. ఈ అవకాశాన్ని మైనార్టీ వర్గాలకు చెందిన ముస్లిం, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేద మైనార్టీ మహిళలకు, విడాకులు పొందిన వారికి, వితంతువులు, ఒంటరి మహిళలు, అనాధలకు తొలి ప్రాధాన్యతకల్పించబడుతుందన్నారు.ఈ సమావేశంలో స్థానిక మైనారిటీ నాయకులు మస్తాన్ వలీ,రబ్బానీ, ఇబ్రహీం, ఖాజా మస్తాన్, ఇలియాస్, సరాదీన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఇతర వివరాలకై 8520860785, 9866151150 నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

# పి.సి.సి అద్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు ఛలో రాజ్ భవన్ విజయవంతం..




శేరిలింగంపల్లి, డిసెంబర్ 18 ( నిజం చెపుతాం ) : - తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పి.సి.సి అద్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, ప్రధాని మోది అదానీ కి కాంట్రాక్ట్ లు అడ్డు అదుపు లేకుండా అప్పనంగా దోచి పెడుతున్న సంధర్బంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యాప్తంగా ఛలో రాజ్ భవన్ కార్యక్రమం ను చేపట్టిన సందర్భంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డి. నగేష్ నాయక్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్, ఎం.బి.సి ఛైర్మెన్ జెరిపేట్ జైపాల్, కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ రఘునాథ్ రెడ్డి, పిసిసి డెలిగేట్ సత్యం రావు, యువ నేత ఎం. రఘునాథ్ యాదవ్ ల మార్గ ర్గదర్శనం లో మాదాపూర్ సమావేశం అయ్యి అక్కడి నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాజ్ భవన్ కి వేలాది గా వాహనాలలో తరలి వెళ్ళారు. వివిధ డివిజన్ లకి చెందిన నాయకులు , కార్యకర్తలు అభిమానులకోలాహలం తో రాజ్ భవన్ ఎదుట తమ నిరసన గళం విప్పారు. నగేష్ నాయక్ మాట్లాడుతూ అప్పనంగా దొడ్డి దారిన తమ మంది మగదుల కి అప్పనంగా అప్పజెప్పుతున్న కంపెనీ వ్యవహారాల పై పార్లమెంటరీ జాయింట్ కమిటీ జే.పి.సి ని ఏర్పాటు చేసి బిజెపి పార్టీ నిజాయితీని నిరూపించుకోవాలి అనే రాహుల్ గాంధీ సవాల్ ను స్వీకరించి తమ చిత్త శుద్దిని నిరూపించుకోవాలి అని సవాల్ చేశారు.

# బి స్వామినాథన్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్...



గండిపేట్, డిసెంబర్ 18 (నిజం చెపుతాం): టీజీవోస్ హైదరాబాద్ డిస్టిక్ 11వ యానివర్సరీ స్పోర్ట్స్ మీట్ 2025 బి స్వామినాథన్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ బుధవారం టీజీవోస్ హైదరాబాద్ జిల్లా జట్టు వర్సెస్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ జట్టు మధ్య క్రికెట్ మ్యాచ్ గౌరవ టీజీవో ఎస్ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీజీవోస్ జనరల్ సెక్రటరీ ఏ. సత్యనారాయణ, బి శ్యామ్, అసోసియేట్ ప్రెసిడెంట్ జిల్లా అధ్యక్షులు ఎం.వి కృష్ణ యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, రామారావు, పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక



మాడ్గుల డిసెంబర్ 18(నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని కోల్కులపల్లి గ్రామ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా గడల శ్రీనివాసు, ఉపాధ్యక్షులుగా గడల మధు, ప్రధాన కార్యదర్శిగా గడల యాదగిరిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గతంలో నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా ఉన్న గడల పెద్దయ్య సమక్షంలో గ్రామానికి చెందిన నాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా నియామకం చేయడం పట్ల శ్రీనివాసు ధన్యవాదాలు తెలిపారు. కోశాధికారిగా సత్యనారి, జాయింట్ సెక్రటరీగా శ్రీనివాసులతో పాటు కమిటీ నెంబర్లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో గెలువయ్య పెద్దయ్య,సత్తయ్య,యాదయ్య, తరుపతయ్య,సత్యనారాయణ,వెంకటయ్య,మురళీధర్, బిరం రమేష్,చింతకింది శంకర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుల కార్యవర్గాన్ని గతంలో పనిచేసిన కార్యవర్గాన్ని శాలువాలు కప్పి నాయి బ్రాహ్మణులు ఘనంగా సన్మానం చేశారు.

# కేంద్ర రైల్వే శాఖ మంత్రి తో ఎమ్మెల్యే నల్లమిల్లి భేటీ

తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి )డిసెంబర్ 17..నిజం న్యూస్..ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలు సందర్బంగా రైల్వే శాఖ కేంద్ర మంత్రి అశ్విన్ వైష్ణవ్ తో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి భేటీ అయ్యారు. రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరితో కలిసి అనపర్తి రైల్వే స్టేషన్ నుండి ప్రతి రోజు ఉదయం 10 నుండి రాత్రి 10.25 వరకు విశాఖపట్నం వెళ్ళడానికి ట్రైయిన్స్ హల్ట్ లేకపోవడంతో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.అలాగే అనపర్తి కి జన్మభూమి హాల్ట్ ఇవ్వాలని మంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే నల్లమిల్లి తెలిపారు.

# రాజ్ భవన్‌కు తరలిన కాంగ్రెస్ నాయకులు

**- ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేయాలి: తరుణ్ గౌడ్, సంతోష్ గౌడ్...**





గండిపేట్, డిసెంబర్ 18 (నిజం చెపుతాం): దేశ ప్రతిష్టను దెబ్బతీసేలా గౌతం ఆదాని ఆర్థిక అవకతవకాలు, మణిపూర్ అల్లర్లపై ప్రధాని మోడీ నిర్లక్ష్యం వైఖరికి నిరసనగా ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు టిపిసిసి ఆధ్వర్యంలో చేపట్టిన చలో రాజ్ భవన్ కార్యక్రమానికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తరుణ్ గౌడ్, హైదరాబాద్ యువజన కాంగ్రెస్ కార్యదర్శి సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారము కార్వాన్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు. నెక్లెస్ రోడ్ లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నుంచి రాజ్ భవన్ వరకు ప్రదర్శనగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఏఐసీసీ ఇన్చార్జి శ్రీమతి దీపా దాస్ మున్షి, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు రాజ్ భవన్ వరకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికాలో గౌతమ్ ఆదాని పై వచ్చిన ఆర్థిక అవకతవకల దేశ వ్యాపార ఆర్థిక రంగాలలో పరువును దెబ్బతీశాయని తెలిపారు. నేరారోపణలు, అవినీతి అంశాలపై ఆరోపణలు దేశ ప్రతిష్టను దెబ్బతీశాయని పేర్కొన్నారు. అంతేకాకుండా మనీలాండరింగ్, మార్కెట్ మణిపులేషన్ లాంటి అంశాలలో ఆరోపణలు దేశ ప్రతిష్టను దెబ్బతీశాయని ఆరోపించారు. అలాగే మణిపూర్లో వరుసగా జరిగిన అల్లర్లు విద్యాంశాలపై మోడీ ఇప్పటివరకు అక్కడకు వెళ్లకపోవడం లాంటి అంశాలపై అంతర్యం ఏమిటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూరాకుల కృష్ణ తోపాటు కార్యకర్తలు తరలి వెళ్లారు.

# సమాచార హక్కు చట్టం మండలం అధ్యక్షుడిగా పోలే శేఖర్



మాడ్గుల డిసెంబర్18 ( నిజం చెపుతాం) : సమకాలీనా సమాజంలో సామాన్యుల వజ్రాయుధంగా సమాచార హక్కు చట్టం పై మండల ప్రజలకు అవగాహన కల్పిస్తామని బుధవారం సమాచార హక్కు ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కాట్రావత్ రాజు నాయక్ అన్నారు.ఈ సందర్భంగా సమాచార హక్కు ప్రచార సమితి మండల అధ్యక్షులుగా అన్నేబోయనపల్లి గ్రామానికి చెందిన పోలె శేఖర్ ను నియమించారు.పోలే శేఖర్ మాట్లాడుతూ నామీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు.ఈ సందర్భంగా నూతనంగా నియమించిన సమాచార హక్కు చట్టం మండల అధ్యక్షుడు పోలే శేఖర్ ను పలువురు శాలువాతో సత్కరించి అభినందించారు.

# కంట్రోల్ తప్పి బిల్డింగ్‌పై కుప్పకూలిన విమానం..

అమెరికాలోని హవాయి రాష్ట్రంలో షాకింగ్ ఘటన జరిగింది. ఒక శిక్షణా విమానం నియంత్రణ కోల్పోయి హొనోలులు ఎయిర్‌పోర్టుకు సమీపంలో ఉన్న ఓ బిల్డింగ్‌పై కుప్పకూలింది. 'సెస్నా 208 కారావాన్' అనే ప్యాసింజర్ విమానం కంట్రోల్ తప్పి ఎత్తును కోల్పోయిందని, ఖాళీగా ఉన్న ఓ భవనంపైకి దూసుకెళ్లిందని అధికారులు వెల్లడించారు. ఈ దుర్ఘటనలో 22 ఏళ్ల ట్రైనీ పైలట్ హిరమ్ డిఫ్రైస్, ప్రెస్టన్ అనే ప్యాసింజర్ మృతి చెందారని తెలిపారు.కాగా, విమానం కూలుతున్న దృశ్యాలు రహదారిపై వెళుతున్న వాహనాల డాష్ బోర్డు కెమెరాల్లో రికార్డయ్యాయి. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. విమానం కూలిన వెంటనే పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. ఆ తర్వాత పొగలు కమ్ముకోవడం వీడియోల్లో కనిపించింది.అగ్నిమాపక విభాగం సిబ్బంది, పోలీసులు, ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. విమానంలో ఇద్దరు మినహా ఇంకెవరూ చనిపోలేదని వెల్లడించారు. ఈ ప్రమాదంపై ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఏఏ) దర్యాప్తు ప్రారంభించింది.

# అన్ని అర్హతలు ఉన్న మొగిలిగిద్దను మండలం చేయండి

**శాసన మండలిలో మొగిలిగిద్ద మండల ప్రస్తావన**



షాద్ నగర్ నిజం చెపుతాం డిసెంబర్ 18 మొగిలి గిద్ద గ్రామానికి ఎంతో చరిత్ర ఉందని, అన్ని అర్హతలు ఉన్న మొగిలిగిద్ధ గ్రామాన్ని ప్రత్యేకంగా గుర్తించాలని శాసన మండలి లో ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి కోరారు. బుధవారం శాసన మండలి సమావేశాల్లో ఎమ్మెల్సీ మాట్లాడుతూ మండల ఏర్పాటుకు కావలసిన అన్ని అర్హతలు మొగిలి గిద్ధ గ్రామానికి ఉన్నాయన్నారు. బూర్గుల రామకృష్ణారావు, ప్రొఫెసర్ హరగోపాల్ వంటి వారు చదువుకున్న 163 ఏళ్ల నాటి పాఠశాల, పరిసర గ్రామాలలో 25 వేల మంది జనాభా, గతంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ భవనాలను మొగిలి గిద్ద గ్రామం కలిగి ఉందన్నారు. అదేవిధంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సొంత జిల్లా కాబట్టి పెండింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని సభలో కోరారు. అదేవిధంగా వైద్యారోగ్య శాఖలో 510 జీవో ప్రకారం ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై ప్రస్తావించారు. అదేవిధంగా సర్పంచుల పెండింగ్ బిల్లుల గురించి మాట్లాడుతూ ప్రభుత్వం నిధులను వెంటనే విడుదల చేయాలని సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు ద్వార

# కన్నుల పండువగా అయ్యప్ప అభిషేక మహోత్సవం



# రైస్ పుల్లింగ్ కాయిన్‌తో మోసం చేస్తున్న ముఠా గుట్టురట్టు..

**- బాధితుడు ఫిర్యాదుతో ఏడుగురు అరెస్ట్..**



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) డిసెంబర్ 18 :-. రైస్ పుల్లింగ్ కాయిన్ తో కోట్లు సంపాదించని కొంతమందిని మోసం చేస్తూ లక్షల రూపాయలు డబ్బులు గుంజుతున్న ముఠాను కాకినాడ సర్పవరం పోలీసులుఅరెస్టు చేశారు.సర్పవరం ఇన్స్పెక్టర్ పెద్దరాజు తెలిపిన వివరాల ప్రకారం కాకినాడ రూరల్ రమణయ్యపేట గ్రామానికి చెందిన పెనుమత్స నాగరాజు కాంట్రాక్ట్ పనులు చేస్తూ ఉంటాడు. సంవత్సరం క్రితం నాగరాజు అరకు చూడడానికి వెళ్ళినపుడు పెనుమత్స నాగరాజు కి అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు వ్యాలీ, చిన్న లాబుడు గ్రామానికి చెందిన కిల్లో శ్యాంసన్, ఏ ఎస్ ఆర్ జిల్లా, దుమ్ముగూడెం, పాడి గ్రామానికి చెందిన పిట్టా గుండన్న, అరకు వ్యాలీ, చిన్న లాబుడు గ్రామానికి చెందిన గోపినాయక్ త్రినధాదారావు,చింతపల్లి మండలం, కడసిల్పి గ్రామానికి చెందిన పొంగి దోహన్ రావు, గోపినాయక్ తిరుపతిరావు,అరకు వ్యాలీ, చిన్న లాబుడు గ్రామానికి చెందిన కర్బలయ్య సుజాత, సిట్టి బుల్లమ్మ పరిచయం అయ్యారు. ఈ సందర్భంగా తమదగ్గర కోట్లు రూపాయాలు విలువచేసే రైస్ పుల్లింగ్ కాయిన్ ఉందని దానిని అమ్మితే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని, పెనుమత్స నాగరాజును పెట్టుబడి పెట్టమని చెప్పి వారివద్ద ఉన్న ఒక కాయిన్ను నాగరాజుకి చూపించారు. దీంతో నాగరాజు 20 లక్షలు పెట్టుబడి పెడితే 20కోట్లు వస్తాయని ఆశపడి వారి మాటలు నమ్మి, స్నేహితులతో కలసి నిందితుల చెప్పిన అకౌంట్లో ధపదపాలుగా 20 లక్షల రూపాయాలు పంపించాడు. మరల ఈనెల 17వ తేదీన ఉదయం ముద్దాయిలు పెనుమత్స నాగరాజుకి రైస్ పుల్లింగ్ కాయిన్ తెస్తున్నామని డబ్బులు రెడీగా పెట్టుకోమని చెప్పారు. వారు రమ్మనచోటకి డబ్బులు పట్టుకొని వెళ్లగా సీతారామ పట్టాభిషేకం బొమ్మతో ఉన్న ఒక రాగి కాయిన్ పెనుమత్స నాగరాజుకి ఇచ్చారు. అనుమానం వచ్చిన నాగరాజు వారితో రైస్ పుల్లింగ్కాయిన్ లా లేదని నన్ను మీరు మోసం చేసారని ఎదురు తిరిగాడు. దీంతో ముద్దాయిలు ఒక్కసారిగా వారి దగ్గర ఉన్న చాకు తీసి నాగరాజు దగ్గర ఉన్న డబ్బులుఇవ్వకపోతే చంపేస్తానని బెదిరించారు. దీంతో నాగరాజు సర్పవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ముద్దాయల్ను కాకినాడ సురేష్ నగర్ పార్క్ వద్ద అరెస్ట్ చేసి వారి వద్దనుండి 50వేలు నగదు, నేరానికి ఉపయోగించే చాకు ఒక రాగి కాయిన్ స్వాధీనం ఇన్స్పెక్టర్ పెద్దిరాజు తెలిపారు. వీరిని కోటికి పంపగా 15 రోజులు రిమాండ్ విధించినట్లు తెలిపారు.

**ఇలాంటివారిని నమ్మి మోసపోవద్దు...**

కాయిన్స్ మీ దగ్గర ఉంటే కోట్లు కురుస్తాయని ఇలాంటివారిని నమ్మి ప్రజలు మోసపోవద్దని ఇన్స్పెక్టర్ పెద్దిరాజు తెలిపారు. నాగరాజు లాంటి వారు ఎంతోమంది ఈ ఏడుగురు ముద్దాయిల చేతిలో మోసపోయారని, వారు వద్దనుండి లక్షల్లో వసూలు చేసినట్లు దర్యాప్తులో తేలిందన్నారు.

# ధనుర్మాస సంకష్టహర చతుర్ధి ...

**- గణపతికి లక్షనేరేడుపత్రితో నీరాజనం**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) డిసెంబరు 18 :-. ధనుర్మాస సంకష్టహర చతుర్ధి సందర్భంగా స్వయంభూ కాకినాడ భోగిగణపతి పీఠంలో ఘనంగా 11వ మాసోత్సవం నిర్వహించారు. బుధవారం ఉదయం సుప్రభాత వేళలో సన్నాయి మంగళ వాయిద్యాల నడుమ చతుర్ధి ఉపవాసకులతో పీఠం తూర్పుపడమర ఉత్తరదక్షిణ దిక్కుల్లోని మాడ వీధుల్లో నగర సంకీర్తనను నిర్వ హించారు. గణపతి సహస్ర నామ స్తోత్ర పారాయణతో లక్ష నేరేడు దళాలు సమర్పించారు. లక్ష వత్తులతో అఖండ దీపారాధన పంచా మృతాలతో అభిషేకం నిర్వహించారు. సంధ్య వేళ చంద్రునికి ఆర్ఘ్యం సమర్పించి మంగళ హారతులు ఉపవాసకు లకు అల్పాహార సమారాధన ఏర్పాటు చేసారు. పీఠం వ్యవస్థాపక ఉపవాసకులు దూసర్లపూడి రమణ రాజు మాట్లాడుతూ పీఠం 16వ వార్షికంలో స్వయంభువుకి పంచ లోహాల తాపడంతో కాంస్యకవచ ధారణ జరిగిన సందర్భంగా ఉపవాసకులతో 24 నెలల సంకష్ట హర చతుర్ధి మాసోత్సవా లను గత మాఘ మాసం నుండి నిర్వహిస్తున్నామని తెలిపారు. 42 మంది చతుర్ధి ఉపవాసాలు చేపట్టారు. చతుర్ధి గణపతికి 21రకాల పూజా పత్రితో అర్చన చేసి గంగలో నిమజ్జనం చేయడం వలన ప్రకృతి తత్వంలో ఇమిడివున్న గణేశ వైశిష్ట్యం ప్రాముఖ్యత చెందిందన్నారు. నేరేడుపత్రితో గణపతికి చతుర్ధి నీరాజనం ..